


- సీతారామచంద్ర స్వామివారికి అభిషేకం
- భీమేశ్వరాలయంలో నవగ్రహ అభిషేక పూజ
- బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల జాతర

◆ వేములవాడ

20

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ..

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 రాజన్న సిరిసిల్ల
ఆదివారం | 20-8-2017



నేతన్నలకు జీవ సత్వాలు

రాష్ట్రప్రభుత్వం టెక్స్‌టైల్ పాలసీని ప్రకటించింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన టెక్స్‌టైల్ పాలసీలో సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమను క్లస్టర్‌గా చేర్చారు. ఇందులో భాగంగా సిరిసిల్లలో ఉన్న 40 వేల మరమగ్గాలను ఆధునీకరిస్తున్నారు. కొత్తగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన టెక్స్‌టైల్ పాలసీలో సిరిసిల్ల మరమగ్గాల కార్మికులను యజమానులుగా మార్చే కార్యక్రమం చేపట్టనున్నారు.. ప్రతి కార్మికుడికి ఉచితంగా వర్క్‌షెడ్‌లను నిర్మించి నాలుగు మరమగ్గాల చొప్పున 50 శాతం రాయితీతో మంజూరు చేయనున్నారు. సిరిసిల్ల నేతన్నలకు ఐదేళ్ల పాటు భారీ రాయితీలు కల్పించనున్నారు. సీఎం చేతుల మీదుగా అపెరల్ పార్క్ ప్రారంభం కానుంది. దీంతోపాటు సిరిసిల్లకు అనుబంధ పరిశ్రమలు తరలిరానున్నాయి. కార్మికులకు చేతినిండా పని కల్పించే దిశగా రూ.225 కోట్ల విలువైన ప్రభుత్వం సంక్షేమ పథకాల కాంట్రాక్టులు దక్కనున్నాయి. దీంతో నేతన్నల బతుకులు మారిపోనున్నాయి.

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9

- రాష్ట్ర టెక్స్‌టైల్ పాలసీతో చిగురిస్తున్న ఆశలు
- ఏడేళ్లపాటు వ్యాట్ జీఎస్టీ మినహాయింపులు
- సిరిసిల్లకు రానున్న అనుబంధ పరిశ్రమలు
- ఐదేళ్ల పాటు భారీ రాయితీలు
- త్వరలో అపెరల్ పార్క్
- నిరంతరం నేత కార్మికులకు చేతినిండా పని



మాట్లాడుతున్న రాష్ట్ర డైరెక్టర్ శైలజారామయ్యార్

9

బతుకమ్మ చీరల ఉత్పత్తిలో
ఇతరులకు అవకాశం..

- సిరిసిల్లలో 2.75 కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తి
- సెప్టెంబర్ 5 లోగా చీరల ఉత్పత్తి పూర్తి చేయాలి
- చేనేత జౌళి శాఖ రాష్ట్ర డైరెక్టర్ శైలజారామయ్యార్

20

సిరిసిల్లకు బీఎస్సీ నర్సింగ్ కళాశాల
మంజూరు

- రూ. 36.45 కోట్లు విడుదల
- ప్రతి సంవత్సరం వంద మంది విద్యార్థులు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్వర్ తివారీ

20

స్వచ్ఛంద సేవకుడు..
హరిత ప్రేమికుడు..

- సొంత ఖర్చులతో మొక్కల పెంపకం
- ఎల్లారెడ్డిపేటలో ఏపుగా పెరుగుతున్న మొక్కలు

మొక్కలంటే అతడికి ప్రాణం.. పచ్చగా చెట్టు పెరుగుతుంటే ఆనందిస్తాడు. హరితహారం స్ఫూర్తితో మరింతగా మొక్కలు నాటుతున్నాడు. గత ఏడాది హైదరాబాద్‌లోని తెల్లాపూర్ నర్సరీ నుంచి తొమ్మిది రకాలైన 3 వేల మొక్కలను సొంత ఖర్చుతో కొనుగోలు చేసి సిరిసిల్ల, కామారెడ్డి ప్రధాన రహదారితోపాటు ఎల్లారెడ్డిపేట చుట్టుపక్కల రహదారుల వెంబడి మొక్కలు నాటించాడు.. ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి కనువిందు చేస్తున్నాయి. ఈ సంవత్సరం మూడోవిడత తెలంగాణ హరితహారం కార్యక్రమంలోనూ 5 వేల మొక్కలను తీసుకవచ్చి కిషన్‌దాస్‌పేట, కిష్టంపల్లి ప్రాంతాల్లో మొక్కలు నాటించాడు. ఇందుకోసం సుమారు 8 లక్షల రూపాయలు వెచ్చించి ట్రీగార్డులను సైతం ఏర్పాటు చేశాడు. మొక్కల సంరక్షణతో పాటు నిరుపేద యువతుల పెళ్లిళ్లకు సాయం చేస్తూ సామాజిక సేవకుడిగా పేరుతెచ్చుకున్న ఎల్లారెడ్డిపేటకు చెందిన నేవూరి వెంకట్‌రెడ్డిపై ఆదివారం ప్రత్యేకం..

◆ ఎల్లారెడ్డిపేట



వెంకట్‌రెడ్డి సంరక్షిస్తున్న మొక్కలు



ఆదివారం ప్రత్యేకం

10,11



వర్షపు నీటితో నిండిన వేములవాడ అంబేద్కర్ కూడలి

జిల్లావ్యాప్తంగా 8.2 సెంటీమీటర్ల
వర్షం..

◆ వేములవాడ

20

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి



ఎంపీ కవిత చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఫొటోగ్రాఫర్ శ్రీధర్

జగిత్యాల టౌన్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జగిత్యాలకు చెందిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ పిట్టల శ్రీధర్ ద్వితీయ బహుమతి దక్కించుకున్నాడు. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో మురికి కాలువ నీటితో మొహం కడుక్కుంటున్న భిక్షగాడు ఫొటో ప్రదర్శించాడు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిజామాబాద్ ఎంపీ కవిత చేతులమీదుగా బహుమతి అందుకున్నాడు. సమాచార శాఖ వారు నిర్వహించిన పోటీల్లో కూడా శ్రీధర్‌కు కన్సోలేషన్ బహుమతి లభించగా, అల్లం నారాయణ, కమిషనర్ నవీన్ మిట్టల్ చేతులమీదుగా బహుమతి అందుకున్నాడు.



అల్లం నారాయణ, నవీన్‌మిట్టల్ చేతుల మీదుగా కన్సోలేషన్ బహుమతి



బహుమతికి ఎంపికైన ఫొటో

జిల్లా కీర్తి చంద్రికలకు

అద్దం పట్టిన కరీణ్ణగర ప్రశస్తిః

● కవి, రచయిత డాక్టర్ తత్వాది



నాకు నచ్చిన పుస్తకం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్ : సాహిత్యాభిరుచితో పాటు అభినివేశం గల డాక్టర్ తత్వాది ప్రమోద్‌కుమార్ చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎంఏ, ఎంఫిల్, తెలుగు విశ్వ విద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టాను పొందారు. హైదరాబాద్ స్టేట్ తెలుగు - కన్నడ కథలు తులనాత్మక పరిశీలన అనే అంశంపై పరిశోధన చేశారు. మాట్లాడే చెట్టు పేరుతో నానీల కవితా సంపుటిని ప్రచురించారు. కన్నడ భాష నుంచి తెలుగులోకి కథలను అనువదించారు. ఎన్నో సాహిత్య సమావేశాల్లో కవితా గోష్టుల్లో పాల్గొని విస్తృతోపన్యాసాలు, కవితా పఠనాలు చేశారు. తనకు నచ్చిన పుస్తకం శ్రీభాష్యం విజయసారధి రాసిన కరీణ్ణగర జిల్లా ప్రశస్తిః అంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.

కరీంనగర్‌కు చెందిన శ్రీభాష్యం విజయసారధి సంస్కృతాంధ్ర ఉర్దూ భాషల్లో గొప్ప పండితులు. ఆయనకు వేదశాస్త్ర పురాణ ఇతిహాసాదుల్లో జ్యోతిషవాస్తు ఆగమ శాస్త్రాల్లో అపార ప్రజ్ఞ ఉంది. మందాకిని, భారతభారతి, మనోరమ, ప్రవీణ భారతమ్ వంటి శతాధిక సంస్కృత కావ్యాలు రాసిన ఆయన కరీణ్ణగర జిల్లా ప్రశస్థిః అంటూ ఉమ్మడి జిల్లా గురించి రాసిన పుస్తకం ఎంతో బాగుంది. సంస్కృత భాషలోనే ఉన్నా తెలుగులిపితో సామాన్య పాఠకులకు అర్థమయ్యేలా గానానికి అనుకూలంగా ఉంది. 2008లో దీన్ని శాతవాహన కళోత్సవాల్లో అప్పటి కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందులో శాతవాహన చక్రవర్తుల శౌర్య పరాక్రమాలను, కళా సాహిత్య అంశాలను, ఆ కాలం నాటి విశేషాలను తెలియజేశారు. కోటిలింగాల, ధూళికట్ట, నగునూరు, పెద్ద బొంకూరు వంటి చారిత్రక స్థలాల ప్రస్తావన కూడా ఉంది. గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో విస్తరించిన బొగ్గు గనులు, విద్యుదుత్పత్తి కేంద్రాల విషయం ఉంది. శ్రీరాంసాగర్, మానేరు నీరు ద్వారా పండే వ్యవసాయ వికాసం ఉంది. దేశ వ్యాప్తంగా విభిన్న రంగాలకు చెందిన జిల్లా వాసుల వల్ల మన గౌరవ మర్యాదలు పెరిగినాయని, వారంతా కరీంనగర్ సంపద అంటారు కవి. వేములవాడ, కాళేశ్వరం, ధర్మపురి, కొండగట్టు, కొత్తకొండ, నంబులాద్రి, తదితర ఆధ్యాత్మిక కేంద్రాలైన ఆలయాలను తన కవితామతల్లి స్పృశించింది. అనుష్టుప్, శార్దూల, వంశస్థ తదితర వృత్తాలతో అలవోకగా సులభంగా భావావిష్కరణ చేశారు. కలెక్టర్ పదాన్ని గొప్ప సమాహృత్‌గా, బొగ్గు గనులను కాలకార్త స్వరాకర గుహ అని, ఇండస్ట్రి పదాన్ని ఇంద్రశ్రియః అని, వకీల్ పదాని వాక్కీలాః అని సంస్కృతీకరించడం కవి ప్రతిభకు నిదర్శనం. జిల్లా ప్రశస్తి, కీర్తి చంద్రికలకు అద్దం పడుతున్న ఈ పుస్తకం అందరు చదువగలిగిందే.



కరీణ్ణగర జిల్లా ప్రశస్తిః పుస్తకం

కనువిందు చేస్తున్న 'బొమ్మలమ్మ' గుట్ట



● అందాలను ఆస్వాదిస్తున్న సందర్శకులు ● పచ్చదనంతో అలరారుతున్న చారిత్రక క్షేత్రం



గుట్టపై కొలువుదీరిన విగ్రహాలు



ఏ కాలంలోనూ ఎండిపోకుండా ఉండే ధర్మగుండం

గంగాధర : బొమ్మలమ్మ గుట్ట.. తొలి కంద పద్యానికి నిలయం.. జైనుల చరిత్రను చాటే శిలా సంపద.. గంగాధర మండలం కురిక్యాల, కొండన్నపల్లి గ్రామాల సరిహద్దులో ఉన్న ఈ గుట్ట ప్రస్తుతం పచ్చదనంతో చూపరులకు కనువిందు చేస్తోంది. క్రీ.శ 946 లో జైనుల చారిత్రక ఆధారాలు, ఆనవాళ్లను తెలిపే అనేక కళా ఖండాలు బొమ్మలమ్మ గుట్టపై ఉన్నాయి. చాళుక్య రాజు అరకేసరి ఆస్థాన కవి, పంప మహాకవి సోదరుడైన జైన వల్లభుడు తెలుగు, కన్నడ, సంస్కృత భాషల శాసనాలను గుట్టపై చెక్కించినట్టు చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. ఆనాడు బొమ్మలమ్మ గుట్టపై చెక్కిన శాసనాలే తెలుగుతో తొలి కంద పద్యాలని చరిత్రకారులు తేల్చారు. నాడు చెక్కిన శాసనాలు నేటికి శిలలపై చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఈ శాసనాలతోపాటు వేములవాడ చాళుక్యరాజు ప్రోత్సాహంతో ఇక్కడ జైనవల్లభుడు గండశిలపై జైన యక్షిణి, భరత, బాహుబలి, జైనమత స్థాపకుడు వృషభ దేవుడి విగ్రహాలు చెక్కాడు. ఈ గుట్టపై ఉద్యాన వనం, క్షేత్రం ఉన్న ఆధారాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి వేములవాడకు సొరంగ మార్గం ఉన్నట్టు పూర్వీకులు చెబుతారు. కరీంనగర్, జగిత్యాల ప్రధాన రహదారిని ఆనుకుని కొద్ది దూరంలో విశాలమైన బొమ్మలమ్మ గుట్ట కనువిందు చేస్తూ కనిపిస్తుంది. జైనవల్లభుడు తమ ఉనికి నిచాటుకోవడానికి గండ శిలలపై యక్షిణి, భరత, బహుబలి, జైనమత స్థాపకుడు వృషభ దేవుడి విగ్రహాలు చెక్కడం వల్ల బొమ్మలమ్మ గుట్టగా పిలుస్తారు..

● పెరిగిన సందర్శకుల తాకిడి...

పచ్చదనం పరుచుకుని చూడముచ్చటగా కనువిందు చేస్తున్న బొమ్మలమ్మ గుట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. ఆహ్లాదాన్ని కలిగించేలా పచ్చని చెట్లతో అలరారుతున్న గుట్టపై ఉన్న శిలా సంపద, శాసనాలు, శిలలపై చెక్కిన బొమ్మలమ్మ, భరత, బాహుబలి, యక్షిణి చిత్రాలు, చూడ ముచ్చటగా ఉన్న అందాలు సందర్శకులకు ఆకట్టుకుంటున్నాయి. ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఈ గుట్టను అభి వృద్ధి చేయాలని అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్ స్మితా సబర్వాల్ ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

13 వ ఆర్థిక సంఘం నిధుల క్రింద 10 లక్షల రూపాయలను కేటాయించారు. దీంతో గుట్టపైకి వెళ్లే మెట్ల మార్గం కొంత దూరం పూర్తి అయ్యిందే తప్పాపెద్దగా అభివృద్ధి జరిగింది లేదు. భావితరాలకు చారిత్రక నేపథ్యాన్ని అందించే బొమ్మలమ్మ గుట్టను ప్రభు త్వం పర్యాటక క్షేత్రంగా ప్రకటించి అభివృద్ధి చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు.



గుట్టపై నుండి తిలకిస్తే కనిపిస్తున్న పచ్చదనం పరుచుకున్న అందాలు



మెట్లపై నుంచి దిగి వెళ్తున్న సందర్శకులు

కలెక్టరేట్ ఎదుట సెర్ప్ ఉద్యోగుల నిరవధిక సమ్మె



కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మెలో ఉద్యోగులు

సిరిసిల్ల రూరల్ : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టరేట్ ఎదుట శనివారం ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెర్ప్ కార్యాలయంతో పాటు మండల సమాఖ్య అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు తరలివచ్చి కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె చేపట్టడంతో పాటు డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

సెర్ప్‌లో పనిచేసే ఉద్యోగులందరికీ సెర్ప్ హెచ్ ఆర్ పాలసీ వర్తింపజేయడంతో పాటు కనీస వేతనం రూ. 18,500, ప్రతి నెలా సెర్ప్ నుంచి అందించాలి. ఆరోగ్య భద్రత బీ మా కల్పించడంతో పాటు హెల్త్ కార్డులు మం జూరు చేయాలి. మహిళా ఉద్యోగులకు సెలవులతో పాటు ప్రసూతి సెలవులను మంజూరు చేయాలి. 12 సంవత్సరాల నుంచి పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం స్పందించి అందరి ఉద్యోగుల్లాగానే మాకు కూడా వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎస్ శ్రీనివాస,ఉపాధ్యక్షురాలు జి కల్యాణి, కోశాధికారి నాగలక్ష్మి, కార్యదర్శి నరేష్, సహాయ కార్యదర్శి సునీత, అశోక్, కవిత, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- కలెక్టరేట్ పరిసరాలను పరిశీలించిన జేసీ
- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన


కలెక్టరేట్‌లో ఫౌంటేన్ పరిశీలిస్తున్న జేసీ

సిరిసిల్ల రూరల్ : కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రతి రోజు పరిశుభ్రతను ఉద్యోగులు పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాషా కోరారు. ఇటీవల ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'కలెక్టరేట్‌లో కంపు కొడుతున్న ఫౌంటేన్' అనే శీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన జేసీ శనివారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫౌంటేన్‌ను పరిశీలించారు. వర్షపు నీరు పడి పాకురు పట్టి దుర్వాసన వస్తుండడంతో దానిని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోనే ఇలా ఉంటే ఎలా ఉంటుందంటూ పరిపాలన అధికారులను మందలించారు. కలెక్టరేట్‌లో ఆహ్లాద వాతావరణం ఉండేలా చూడడంతో పాటు వచ్చే ప్రజలు సంతోషపడేలా చూడాలని అన్నారు. ప్రతి రోజు కలెక్టరేట్ పరిసరాలను మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు పరిసరాల్లో క్రమ పద్ధతిలో అలంకరణ మొక్కలను నాటించి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గంగయ్య, డీపీఆర్వో మామిండ్ల దశరథం, తదితరులు ఉన్నారు.

కుటుంబ కలహాలతో సెల్‌టవర్ ఎక్కిన యువకుడు


టవర్‌పై గోవర్ధన్

ఇల్లంతకుంట : కుటుంబ కలహాలతో మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన పయ్యావుల గోవర్ధన్ అనే యువకుడు శనివారం సెల్‌ఫోన్ టవర్ ఎక్కి నిరసనకు దిగాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం దాచారం గ్రామానికి చెందిన సుమలతను కొద్ది నెలల కిత్రం ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఇరువురు మధ్య మనస్పర్థలు రావడంతో పోలీస్‌స్టేషన్‌లో సుమలత ఫిర్యాదు చేసింది. దీంతో గోవర్ధన్ మధ్యవర్తుల ద్వారా మాట్లాడుకుందామని సమాచారం ఇచ్చాడు. ఈనెల 22న పంచాయితీ జరుగనుంది. ఈలోగానే గోవర్ధన్ సెల్‌ఫోన్ టవర్ ఎక్కి సుమలత వచ్చేవరకు తాను సెల్‌టవర్ దిగనని, లేదంటే దూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపులకు దిగాడు. వర్షంలోనే గోవర్ధన్ టవర్‌పైనే ఉండటంతో కుటుంబీకుల్లో ఆందోళన నెలకొంది. గ్రామస్థులు సుమలతకు సమాచారం అందించారు. తనను మోసం చేయడానికి ప్రయత్నించ వద్దని తాను ఇక్కడే ఉంటానని సుమలత పేర్కొనడంతో గోవర్ధన్ టవర్ దిగి వచ్చాడు.

'నష్టపోయిన నిర్వాసితులను ఆదుకుంటాం...'

ఎల్లారెడ్డిపేట : మండలంలోని రాచర్లతిమ్మాపూర్ గ్రామపరిధిలోని కుడికుంట చెరువుకు గతేడాది భారీ వర్షాల మూలంగా వరదలురావడవంతో గ్రామస్థులు ముందస్తుగా గండి కొట్టారు. దీందో నష్టపోయిన నిర్వాసితుల సమస్యలను సిరిసిల్ల ఆర్డీవో పాండురంగా శనివారం అడిగి తెలుసుకున్నారు. తిమ్మాపూర్, గొల్లపల్లి, బాకూర్‌పల్లికి చెందిన 200ఎకరాలకు పైగా పంట నష్టం జరిగింది. బాధిత రైతులకు, నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు. శుక్రవారం మంత్రి కేటీఆర్ సర్దాపూర్‌కు రాగా, పలువురు రైతులు ఈ సమస్యను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకపోయారు. కలెక్టర్‌కు సమస్యను క్షేత్రస్థాయిలో వివరించారు. కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆదేశాల మేరకు ఆర్డీవో పాండురంగా బాకూర్‌పల్లికి వెళ్లి నిర్వాసితుల సమస్యలు, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి బాధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని ఆర్డీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తోట ఆగయ్య, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుభాష్, టీఆర్ఎస్ నాయకులు నరేశ్, సీత్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు గిరిజన బాలికల మేనేజ్‌మెంట్ హాస్టల్ మంజూరు

సిరిసిల్ల రూరల్ : జిల్లాకు నూతనంగా గిరిజన బాలికల స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్‌ను మంజూరు చేసినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు అందినట్లు శనివారం రాత్రి కలెక్టర్ కృష్ణభాస్కర్ ప్రకటించారు 2017- 2018 విద్యా సంవత్సరానికి గాను మంజూరైన ఈ హాస్టల్‌ను ఈ నెల 22న సిరిసిల్లలో ప్రారంభిస్తామని, ఇంటర్ మొదటి సంవత్సరం నుంచి డిగ్రీ, పాలిటెక్నిక్, వృత్తి విద్యా కోర్సుల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఇంటి నెంబర్ 8- 3- 24గాంధీ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్‌లో దరఖాస్తులు అందించాలని, వివరాలకోసం 9493111230లో సంప్రదించాలని కోరారు.

నేడు విశ్వబ్రహ్మణ వధూవరుల పరిచయ వేదిక

సిరిసిల్ల టౌన్ : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వోపా అధ్యక్షుడు వేములవాడ ద్రోణాచారి అన్నారు. శనివారం సిరిసిల్లలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పరిచయ వేదికకు ముఖ్యఅతిథిగా అసెంబ్లీ స్పీకర్ హాజరవుతున్నారని తెలిపారు. వధూవరులు, తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వోపా నియోజకవర్గం అధ్యక్షడు తిపర్తి రమేష్, కార్యదర్శి సజ్జనం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల వితరణ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారం గ్రామంలో సింగారం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పూటకుల్ల అంజయ్య, భూదవ్వ దంపతుల కూతురు రూప పెళ్లికి శనివారం పుస్తె మట్టెలు అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ఇందూరి బాలయ్య మాట్లాడుతూ నిరుపేద యువతి వివాహానికి చేయూతను అందించడం సంతృప్తిగా ఉందన్నారు. స్వచ్ఛంద సేవకులు ముందుకు వచ్చి ఆర్థికంగా లేనివారికి బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వాసరవేణి పర్శరాం, గఫార్, గౌస్, మహబూబ్, రాంచంద్రం, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

'సమరశంఖం మహాసభ' పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట: సమరశంఖం మహాసభ పోస్టర్‌ను శనివారం మండలంలోని రేపాక గ్రామంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ మాట్లాడుతూ ఆదివారం హైద్రాబాద్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాద రవి, మండలశాఖ అధ్యక్షుడు కొండికొప్పుల రవి, సంఘం బాధ్యులు ప్రదీప్‌రెడ్డి, రాణా ఫర్హాన్, సార ఆంజనేయులు, శశిధర్, చంద్రశేఖర్, శ్రీనివాసచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ పర్వతనేని శ్రీనివాస్‌రావు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబానికి మంజూరైన రూ. లక్ష చెక్కును శనివారం సింగిల్‌విండో చైర్మన్ గుండారపు క్రిష్టారెడ్డి బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా క్రిష్టారెడ్డి మాట్లాడుతూ అందరితో కలివిడిగా ఉండే శ్రీనివాసరావు మృతితో ఆయన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. సహకార సంఘం ద్వారా ప్రమాద బీమాగా లక్ష రూపాయలు చెక్కును శ్రీనివాసరావు కుటుంబానికి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సునీత, డైరెక్టర్లు నిమ్మ మాధవి, నిమ్మ నారాయణరెడ్డి, మార్పు రాజిరెడ్డి, కరుణాకర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రావణపూజలు

ముస్తాబాద్ : మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలుచేశారు. ఆలయ అర్చకులు రాజుశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులు శ్రావణమాస సందర్భంగా ఆలయంలో బారులు తీరారు.

ముస్తాబాద్‌లో ఎడతెరపిలేని వర్షం

ముస్తాబాద్ : మండల కేంద్రంతో పాటు అన్నీ గ్రామాల్లో శనివారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడింది. వర్షంతో ఆరుతడి పంటలకు కాస్తా ఊపిరినిచ్చినట్లైంది. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనుల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై వర్షపునీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిలిచిన నీటికి దారిలేక మోకాళ్ల ఎత్తుకు పైగా చేరి బురదమయమయి తీవ్ర ఇబ్బందులకు గురైంది.

సమన్వయంతో పనిచేయాలి

● జిల్లా విద్యాధికారి రాధాకిషన్

ముస్తాబాద్ : ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రాజన్నసిరిసిల్లా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు. మండలంలోని చీకోడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, ముస్తాబాద్ ప్రాథమిక పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సమయపాలనా ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వారానికి మూడు సార్లు విద్యార్థులకు ఉడకబెట్టిన గుడ్లను అందించాలన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అశోక్‌రావు, ఎంఈవో సహాయాకులు మల్లారపు శ్రీకాంత్‌రెడ్డి, సీఏ తుమ్మ రాజేందర్, హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల కొరతను తీర్చండి'

సిరిసిల్ల టౌన్ : ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరతను తీర్చండి, ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తి చేయాలని టీపీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా డీఎస్సీ నిర్వహించకపోవడంతో పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని వెంటనే ఖాలీగా ఉన్న ఉపాధ్యాయుల ఫోస్టులను భర్తీ చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీపీటీఎఫ్ నాయకులు జిల్లా విద్యాధికారి రాధకిషన్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందించిన వారిలో నాయకులు కలకుంట్ల రాజేశ్వర్‌రావు, ఇలాసాగారం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్ స్టేషన్లకు ఆధునీకరణ హంగులు

సిరిసిల్లలోని రెండు బస్టాండ్‌లకు రూ.53లక్షలు మంజూరు ● ఆర్టీసీ జేఎండీ రమణారావు




బస్టాండ్‌లను పరిశీలిస్తున్న ఆర్టీసీ జేఎండీ రమణారావు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : రాష్ట్రంలో బస్ స్టేషన్లను అధునీకరించడానికి చర్యలు చేపట్టామని ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రమణారావు తెలిపారు .హైదరాబాద్ ఎంజీబీఎస్, సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌లను ఆధునీకరించామని అదే తరహాలో కరీంనగర్ బస్టాండ్‌ను ఆధునీకరిస్తున్నామని అన్నారు. సిరిసిల్లలో రెండు బస్ స్టేషన్‌లకు అన్నీ హంగులతో అధునీకరణ చర్యలు చేపడుతామని తెలిపారు. శనివారం సిరిసిల్ల కొత్త, పాత బస్టాండ్‌లను జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో సమావేశమై బస్టాండ్‌లలో వసతులు, ఇతర అవసరాలపై చర్చించారు. ఈసందర్భంగా రమణారావు మాట్లాడుతూ సిరిసిల్లలోని రెండు బస్టాండ్‌లకు రూ. 53 లక్షలు మంజూరు చేశామని నాలుగు నెలల్లో పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పాత బస్టాండ్ మున్సిపల్ పరిధిలోఉందని దాని అధునీకరణకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపడుతామని అన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో నడిచే విధంగా చర్యలు చేపడుతామని అన్నారు. మంత్రి కేటీఆర్ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచనలు చేశారని కలెక్టర్ కృష్ణభాస్కర్ వివరించారు.

మండలాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుపుదాం...

● మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

ఇల్లంతకుంట: అధికారులతో సమన్వయంతో పనిచేసి మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపుదామని ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్ పేర్కొన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ మూరుమూల గ్రామాలు సైతం ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్నాయన్నారు. బీటీరోడ్లతో పాటు గ్రామగ్రామాన సీసీ రోడ్లు వేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ప్రజాప్రతినిధులు కృషిచేయాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సిద్దం వేణు, సెస్‌డైరెక్టర్ వెంకటరమణారెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ గుండ సరోజనముత్తయ్య, సహకారసంఘ అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సంధ్యారాణి, సర్పంచ్‌లు కట్ట వెంకటరెడ్డి, మ్యాకల శ్రీనివాస్, మామిడి సంజీవ్, పర్శరాం, కోని నర్సయ్య, చొప్పరి శ్రీధర్, తిరుపతి, ఎంపీటీసీలు రాజేశం, కొయ్యడ భాస్కర్, బొప్ప నర్సయ్య, తిరుపతిరెడ్డి, గురువారెడ్డి, యాస శైలజ, వరవ్వ, లక్ష్మిలతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రొజెక్టర్‌కు రూ. 30 వేల వితరణ

గంభీరావుపేట : మండలంలోని ముచ్చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కోడూరు బాల్‌లింగం అనే వ్యాపారి ప్రొజెక్టర్ కోసం రూ.30 వేల చెక్‌ను అందజేశారు. మండలంలోని రాజుపేటకు చెందిన కోడూరు బాల్‌లింగం ఇప్పటికే పలు పాఠశాలల్లోని విద్యావలంటీర్లకు నెలనెలా వేతనాలు చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా ముచ్చర్ల పాఠశాలకు ప్రొజెక్టర్‌కై రూ.30 వేల చెక్‌ను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారి కోడూరు బాల్‌లింగం, గ్రామ సర్పంచ్ చెవుల మల్లేశం, ఎంపీటీసీ లక్ష్మయ్య, పాఠశాల చైర్మన్ గాడిచెర్ల శ్రీనివాస్, హెచ్ఎం రాజన్న, ఉపాధ్యాయులు వేణుగాపాలచారి, నర్సింలు తదితరులు ఉన్నారు.



చెక్‌ను అందజేస్తున్న వ్యాపారి బాల్‌లింగం

మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఇల్లంతకుంట: శ్రావణ శనివారంను పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లంతకుంటలోని పాటిమీది హనుమాన్ ఆలయం, జంగమరెడ్డిపల్లె గ్రామంలోని రామలింగేశ్వరస్వామి, రేపాకలోని హనుమాన్ ఆలయం, అనంతగిరి గ్రామంలోని శివాలయంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణ చివరి శనివారం కావడం వల్ల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని అర్చకులు పవన్‌కుమార్ శర్మ, విఠల్‌శర్మలు తెలిపారు.

'చలో ఢిల్లీ ధర్నాచౌక్ బచావో' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

గంభీరావుపేట : చలో ఢిల్లీ ధర్నా చౌక్ బచావో కార్యక్రమన్ని జయప్రదం చేయాలని టీజేఏసీ జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ మజాహర్ పిలుపు నిచ్చారు. గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మజాహర్ మాట్లాడుతూ ధర్నా చౌక్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చలో ఢిల్లీ ధర్నాచౌక్ బచావోకు పెద్ద సంఖ్యలో జిల్లా నలుమూలల నుంచి తరలి రావాలన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్‌ను ప్రభుత్వం ఎత్తి వేయడాన్ని నిరసిస్తూ టీజేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధంకావాలని అన్నారు. ఢిల్లీలో ఈ నెల 21, 22, 23 తేదీలల్లో కోదండరాం నేతృత్వంలో పలు ఆందోళన కర్యాక్రమాలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, దాన్ని కూడా ఈ ప్రభుత్వం హరించి వేస్తోందన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే బాగంలో కేంద్ర ప్రభుత్వం ముందు నిరసన గళం విప్పటానికే ధర్నా చౌక్ బచావో కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టామన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజాస్వామ్యంగా పోరాడే హక్కును రాజ్యాంగం ప్రతి పౌరురికి కల్పించిందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రతి పక్షాలు, పౌర వేదికలు శ్రమిస్తుంటే శాంతి భద్రతల పేరిట ప్రభుత్వ అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. ధర్నా చౌక్‌ను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చలో డిల్లీ కార్యక్రమానికి ఉప్పెనలా తరలి రావాలని మజాహర్ కోరారు. ఈ సమావేశంలో మండల టీజేఏసీ కన్వీనర్ దోస చంద్రం, నాయకులు ఉపేందర్, అనిల్, బిక్షపతి, రఘు, కిషోర్, చందు తదితరులు ఉన్నారు.



డాక్టర్ లక్ష్మణ్‌కు ప్రసాదం అందజేస్తున్న సంటి మహేశ్

బీజేపీ అధ్యక్షుడికి రాజన్న ప్రసాదం

వేములవాడ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు బిజెపి రాష్ట్ర దళిత మోర్చా నాయకులు సంటి మహేశ్, గడ్డం నాగరాజు వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు డాక్టర్ లక్ష్మణ్‌కు రాజన్న ప్రసాదం అందజేసినట్లు సంటి మహేశ్ తెలిపారు.

కొనసాగుతున్న తపాలా సిబ్బంది నిరసన



పోస్టాఫీ ఎదుట ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న తపాలా సిబ్బంది



సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

వేములవాడ : వేతన సవరణ అమలు చేయాలని కోరుతూ గ్రామీణ తపాలా సిబ్బంది శనివారం వేములవాడ తపాలా కారాల్యయం ఎదుట ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలిపారు. ఏఐజీడీఎస్‌యూ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన ఆందోళనలో భాగంగా గ్రామీణ తపాలా సిబ్బంది నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది రాజేందర్ , భగీరథ, అనిల్, నాగరాజు, సుధాకర్, అరుణ, తిరుపతి, సాయికుమార్ పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

రుద్రంగి : మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ ఉద్యోగులు శనివారం నిరవధిక సమ్మెను చేశారు. తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగులకు 8 గంటల పని కల్పిస్తూ సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, ఉద్యోగులకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామీణ తపాల ఉద్యోగులు, కమలాకర్, రాజేందర్, అశోక్, నారాయణ, యాదగిరి, గణేశ్, అంజయ్య, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

‘చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి’

వేములవాడ టౌన్ : చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని వేములవాడ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని వట్టెంల గ్రామంలో శనివారం చిన్నారులకు వైద్య సిబ్బంది రుబెల్లా టీకాలను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరంలోపు చిన్నారులకు తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకుని తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. ఒకే టీకాతో రెండు వ్యాధులు నయమవుతాయన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ కనుకరెడ్డి, రాజేశ్వరి ఎన్ఎంలు పాల్గొన్నట్లు తెలిపారు.

ప్రతి చిన్నారికి టీకా తప్పనిసరి

బోయినపల్లి : రుబెల్లాను ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వేయించాలని జిల్లా ప్రోగ్రాం ప్రత్యేక అధికారి సుమన్‌రావు అన్నారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో రుబెల్లా టీకాల శిబిరాన్ని శనివారం సుమన్ రావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల లోపు చిన్నారులకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలన్నారు.



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

‘విద్యుత్ స్తంభాన్ని తొలగించండి’

బోయినపల్లి : మండలంలోని కొదురుపాక పునరావాస కాలనీలో తూర్పు వైపున ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కలెక్టర్‌కు ఓసీజేఏసీ ఉత్తర తెలంగాణ కన్వీనర్ చెన్నమనేని పురుశోత్తంరావు వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్అండ్ఆర్ కాలనీలోని కొంతమంది స్థలాలకు తూర్పు వైపున విద్యుత్ స్తంభాలు ఉండడంతో ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందిగా మారిందన్నారు. నిర్వాసితుల శ్రేయస్సు దృష్ట్యా పడరమ వైపు మార్చాలని వినతిపత్రంలో కోరారు.

అంతేకాకుండా తమ కాలనీలో దేవాలయాలు ఇప్పటి వరకు నిర్మాణం కాలేదన్నారు. నిర్వాసితులు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని కాలనీలో నివాసం ఉంటున్నారన్నారు. వెంటనే కాలనీలో దేవాలయాల నిర్మాణాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

అనంతపల్లిలో తగ్గని జ్వరాలు



వేములవాడ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అనంతపల్లి గ్రామ జ్వరపీడితుడు

చందుర్తి : మండలంలోని అనంతపల్లి గ్రామంలో రెండు నెలల నుంతచి జ్వరాల బారిన పడి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారులు నామమాత్రంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎత్తివేశారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామంలో పారిశుధ్య లోపంతోనే గ్రామస్తులు జ్వరాల బారిన పడ్డారు. జ్వరాల బారిన పడిన వారు మెరుగైన చికిత్స కోసం వేములవాడ, కరీంనగర్ తదితర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారు. గ్రామంలో దాదాపుగా 20 మంది వరకు జ్వరాల బారిన పడి తలనొప్పులు, కడుపునొప్పులు, వాంతులతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో పూర్తి స్థాయిలో జ్వరాలు తగ్గే వరకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ముగిసిన శ్రావణమాస సందడి

రుద్రంగి : మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీలక్ష్మినర్సింహస్వామివారి సన్నిధిలో శ్రావణమాస సందడి శనివారంతో ముగిసింది. ఆచారంగా వస్తున్న శ్రీలక్ష్మీనర్సింహస్వామివారికి శ్రావణమాసంలో రెండు బుధవారాలు, రెండు శనివారాల్లో స్వామివారికి భారీగా భక్తులు భక్తిశ్రద్ధలతో పట్టెనామాలు, బియ్యం నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీస్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ పిప్పరి మోహన్, సభ్యులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు.



పూజలందుకుంటున్న శ్రీలక్ష్మినర్సింహస్వామి

భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

చందుర్తి : శ్రావణమాసం ముగుస్తుండడంతో మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాలు శనివారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. చందుర్తి మండల కేంద్రం శివారులోని గట్టు హనుమాన్ ఆలయంతో పాటు బండపల్లి, మల్యాల, లింగంపేట గ్రామాల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయాలు శనివారం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి. భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని గట్టుహనుమాన్ ఆలయం వద్ద గ్రామస్థులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, నాయకులు మేడిశెట్టి రాజు, బాశెట్టి మొగిలయ్య, బాశెట్టి భాస్కర్, వెంకటేశం, మల్లేశం, రాజయ్య పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు రూపొందించండి

● ఎమ్మెల్యే రమేశ్‌బాబు



టీపీఎస్ అంజయ్యకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

వేములవాడ : పట్టణంలో రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు రూపొందించాలని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు సూచించారు. శనివారం రాజన్న ఆలయ అతిథిగృహంలో వేములవాడ నగరపంచాయతీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అంజయ్యకు ఈ మేరకు పలు సూచనలు చేశారు. మూలవాగు బ్రిడ్జి నుంచి పోలీస్ స్టేషన్ వరకు రోడ్ల వెడల్పుకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని, ఇందులో ఎన్ని భవనాలకు ఎంతమేరకు నష్టం కలుగుతుందో సవివరంగా నివేదిక రూపొందించాలని సూచించారు.

‘హరితహారాన్ని విజయవంతం చేయాలి’

కోనరావుపేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమాన్ని ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి టీంలీడర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సుద్దాల, రామన్నపేట గ్రామాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ సౌజన్యంతో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవేందర్‌రావు, కళాకారులు తిరుపతి, గుగ్గిళ్ల పర్శరాములు, గడ్డం దేవయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, లక్ష్మి, నారాయణ పాల్గొన్నారు.

‘చిన్నారుల శారీరక ఎదుగుదలకు దృష్టి సారించాలి’

చందుర్తి : చిన్నారుల శారీరక ఎదుగుదలకు ప్రత్యేక దృష్టి సారించాలని ఐసీడీఎస్ రిసోర్స్ పర్సన్ సరిత అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు చిన్నారుల శారీరక ఎదుగుదల, సామాజిక, వ్యక్తిగత, మేథో వికాసం తదితర అంశాలపై శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 3 నుంచి 5 సంవత్సరాల చిన్నారులకు ప్రభుత్వం అందజేస్తున్న కార్డులను అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో చందుర్తి, రుద్రంగి ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రామకళ, శ్రీలేఖ పాల్గొన్నారు.

బతుకమ్మ విగ్రహం ఏర్పాటు కోసం ఎమ్మెల్యేకు వినతి

రుద్రంగి : మండల కేంద్రంలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు యంగ్ వండర్ యూత్ సభ్యులు శనివారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని బతుకమ్మ కాలనీలో రానున్న బతుకమ్మ పండుగ నాటికి బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రమేశ్‌బాబును ఒక వినతిపత్రం ద్వారా కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యూత్ సభ్యులు ఉప్పులూటి గణేశ్, ప్రశాంత్, మధు, శ్రీధర్, వెంకటేశ్, శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

‘కాంక్రీట్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి’

బోయినపల్లి : పునరావాస కాలనీలో కాంక్రీట్ మిల్లర్లు సిండికేట్‌గా మారి నిర్వాసితుల వద్ద అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని తెలంగాణ భవన నిర్మాణ సంఘం నాయకులు ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దూలపల్లి శ్రీనివాస్ శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కొదురుపాక పునరావాస కాలనీలో ఇళ్లు నిర్మించుకుంటున్న నిర్వాసితుల వద్ద కరీంనగర్‌కు చెందిన కొంతమంది మిల్లర్లు సిండికేట్‌గా మారి డబ్బులు దండుకుంటున్నారన్నారు. ఈ విషయంపై నిర్వాసితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

విద్యార్థులు కష్టపడితేనే భవిష్యత్

కోనరావుపేట : విద్యార్థులు కష్టపడితేనే మంచి భవిష్యత్ లభిస్తుందని కోనరావుపేట ఎస్ఐ రమేశ్ అన్నారు. మండలంలోని నిమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఐదుగురు విద్యార్థులు కానిస్టేబుల్‌గా ఎంపిక కాగా ఇందుకు ప్రోత్సహించిన ఎస్ఐని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు.

ఎస్ఐ మాట్లాడుతూ ప్ర భుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుళ్లుగా ఎంపికైన రఘుపతి, రాధ, గంగరాజు, గంగానాయక్, బాలకిషన్‌లను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొంతరవేని రజిత శ్రీనివాస్, ఎస్ఎమ్‌సీ చైర్మన్ గణేశ్, హెచ్ఎం భూమయ్య పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి'

ముస్తాబాద్ : ముదిరాజ్ సామాజిక వర్గ నాయకులు అన్నీ రంగాల్లో రాణించాలని ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌రెడ్డి 63వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సామాజిక వర్గం సామాజికంగా , ఆర్థికంగా రాణించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిగురు నరేశ్, జాల భిక్షపతి, వంశీకృష్ణ, నీరటి సత్యనారాయణ, నీరటి రాజేందర్, కంచం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ పట్టణ రూపురేఖలు మారుస్తాం

● రూ. 6 కోట్లతో సమగ్రాభివృద్ధికి ప్రణాళిక సిద్ధం ● డిసెంబర్‌కల్లా ఇంటింటికి తాగు నీరు అందిస్తాం
● ఆలయ ఆవరణలో ఐదెకరాల్లో వేద పాఠశాల ఏర్పాటు ● ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు

వేములవాడ టౌన్ : వచ్చే సంవత్సరానికల్లా వేములవాడ పట్టణ రూపురేఖలు మారనున్నాయని వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ మండలం తిప్పాపూర్ బస్టాండ్ ఆవరణలో శనివారం సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చే శారు. అనంతరం వేములవాడ నుండి సికింద్రాబాద్‌కు వెళ్లే రెండు నూతన సూపర్ లగ్జరీ బస్సులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఏమి జరుగుతుందని అన్నవారికి త్వరలోనే సమాధానం దొరుకుతుందన్నారు. వేములవాడ పట్టణ అభివృద్ధి రూ. 6 కోట్లతో పనులు త్వరలోనే ప్రారంభం అవుతున్నాయన్నారు. రూ. 3 కోట్లతో పట్టణంలోని మురికి కాలువలకు ప్రణాళికలు తయారు చేశామన్నారు.

మొదటి విడతలో రూ.1.50 కోట్లతో పనులు ప్రారంభిస్తామన్నారు. వేములవాడ పట్టణం, మండలం, నియోజకవర్గం అభివృద్ధికి కీలకమైన తాగునీరు, సాగు నీరు, డ్రైనేజీ, సీసీ రోడ్డు పూర్తి స్థాయిలో చేపడతామన్నారు. రూ. 42 కోట్లతో మిషన్ భగీరథ పనులు వచ్చే డిసెంబర్‌లోగా పూర్తి అవుతాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నల్లా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలోని 5 ఎకరాల భూమిలో వేద పాఠశాల మంజూరైందని పేర్కొన్నారు.

వేద పాఠశాలతో పాటు సంగీతం, నృత్యానికి సంబంధించిన వాటిని కూడా నేర్పేందుకు ప్రణాళికలు తయారు చేసామని అన్నారు. బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని వర్షాకాలంలో కొంచె పనులు మందగిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనాథ్, ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్, జడ్పీటీసీ గుడిసె శ్రీకాంత్, సెస్ డైరెక్టర్లు జడల శ్రీనివాస్ యాదవ్, రామతీర్థపు రాజు, అల్లడి రమేష్, నాంపెల్లి సింగిల్ విండో ఛైర్మెన్ నీలం శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊరడి ప్రవీణ్, గడ్డం హన్మాండ్లు, నగర పంచాయతి ఛైర్పర్సన్ నామాల ఉమ, సర్పంచ్ దుర్గం విజయ పర్శరాములు, ఎంపీటీసీ అఫ్జల్‌పాషా నాయకులు చెన్నమనేని స్వయంప్రభ, గోస్కుల రవి, పొలాస నరేందర్, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే


సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తపాలా ఉద్యోగుల సమ్మె

సిరిసిల్ల టౌన్ : సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర గ్రామీణ తపాలా ఉద్యోగులు శనివారం కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరవధిక దీక్షలను కొనసాగించారు. సిరిసిల్ల పట్టణం సబ్ పోస్టాఫీస్ ముందు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని నాల్గవ రోజు ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షుడు నెల్లుట్ల సాయిరాం దీక్షలో కూర్చున్న ఉద్యోగులకు పూలదండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతన సవరణతో పాటు, ఎనిమిది గంటల పనిని పెంచాలని, పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఉద్యోగులు, యూనియన్ నాయకులు కె అనిల్‌కుమార్, రమణరెడ్డి, మురళీకృష్ణ, మహ్మద్, అమరేందర్, శ్రీధర్, సత్తయ్య, శంకరయ్య, శ్రీకాంత్, రాజయ్యలు పాల్గొన్నారు.

గంభీరావుపేట : మండల కేంద్రంలోని పోస్టాఫీస్ ఎదుట తపాల ఉద్యోగులు శనివారం నిరవధిక సమ్మె చేపట్టారు. తమ సమస్యల పరిష్కారం కోసం తపాలా సిబ్బంది సమ్మె బాట పట్టారు. జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలన్నారు. ఈ నిరవధిక సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.


సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

ఇల్లంతకుంట: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. తపాల ఉద్యోగులు సమ్మెచేయడంతో ఉత్తరాల బట్వాడా నిలచిపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సంఘ నాయకులు తెలిపారు. వీరిలో రేగుల రాజయ్య, నర్సింహ్మారెడ్డి, రాజయ్య, మధు, అంజయ్య, రాజిరెడ్డి, ఆగయ్య తదితరులు ఉన్నారు.

మీజిల్స్, రుబెల్లా టీకాలు

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణం శివనగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత, శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో, స్థానిక సాంఘీక సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మిజిల్స్, రూబెల్లా టీకాలను వేయించారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని లైన్స్‌క్లబ్ సిరిసిల్ల శాఖ అధ్యక్షురాలు గుగ్గిళ్ల శైలజ అన్నారు. శైలజ మాట్లాడుతూ 9 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా ఎమ్మార్ టీకాలను వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరబ్రహ్మమూర్తి, లైన్స్‌క్లబ్ జిల్లా కో ఆర్డినేటర్ గుగ్గిళ్ల జగన్‌గౌడ్, ఉపాధ్యక్షురాలు పోకల లావణ్య, ప్రభుత్వ వైద్యులు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు తీగల దేవేందర్, కనకయ్య, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.


సిరిసిల్లలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

గంభీరావుపేట : గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్, నాగంపేట గ్రామాల్లో శనివారం విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోత్ సరస్వతి, దోమకొండ ఎల్లం, ఎంఈవో బంతిలాల్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది నెలల వయస్సు గల వారి నుంచి 15సంవత్సరాల వయస్సు గలవారి వరకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరి వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాజేశ్వరి, చంద్రకళ, ఆశా కార్యకర్తలు నాగరాణి, అంగన్‌వాడీ టీచర్‌లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలేందర్, సీఆర్‌పీ మహేందర్, గంగయ్య, విమోచన, కీర్తి, లక్ష్మీనారాయణ, శైలజ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తట్టు, రుబెల్లా టీకా వేసుకుంటే రోగాలు దరి చేరవని తంగళ్లపల్లి పీహెచ్‌సీ వైద్యురాలు సుప్రియ అన్నారు. శనివారం తంగళ్లపల్లి మండలం మండెపల్లి మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు టీకాను వేశారు. గండిలచ్చపేటలో సర్పంచ్ జంగిటి అంజయ్య విద్యార్థులకు టీకా వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకుమార్, హెచ్ఈఓ ఎల్లంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌కు ఫొటోగ్రఫీ రాష్ట్ర స్థాయి అవార్డు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం టూరిజం, కల్చరల్ విభాగం, సిగ్మా ఫొటోగ్రఫీ అకాడమీ సంయుక్తంగా శనివారం హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియంలో ఫొటో ఫెస్ట్ - 2017 నిర్వహించారు. ఇందులో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెంది ఫొటోగ్రాఫర్ ముత్యాల ప్రభాకర్ రెడ్డికి సాప్ రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. అవార్డును తెలంగాణ ప్రభుత్వ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ కె సింహా, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ ఎంసీ శేఖర్, అనిల్‌రైసాల్ సింగ్, సుశాంత్ బెనర్జీ, భూపేష్ లిటిల్ కుసుమ ప్రభాకర్, భార్గవ్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న ప్రభాకర్

డీఎస్‌ఈ ముట్టడికి బీటీఏ మద్దతు

సిరిసిల్ల టౌన్ : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులపై జరుగుతున్న వివక్షకు నిరసనగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న చేపడుతున్న డీఎస్ఈ ముట్టడికి బీటీఏ మద్దతు ఉంటుందని బీటీఏ జిల్లా అధ్యక్షుడు మార్వాడి గంగరాజు అన్నారు. శనివారం సిరిసిల్లలో బీటీఏ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు జీవో 342 ప్రకారం పీజీ, ఎంఈడీ లాంటి పైచదువులు చదవడానికి అకాశం ఉండేదన్నారు. 26,559 మెమో విడదల చేసి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులను పై చదువులకు అకాశం లేకుండా చేశారని ఆరోపించారు. డీఎస్ఇ ముట్టడికి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షులు బుట్ట కనకయ్య, దేవేందర్, కర్నే బాబు, మారుపాక రాజు, రోజు, దేవయ్య, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

డీఆర్‌డీవో గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్

సిరిసిల్ల రూరల్ : రాజన్న సిరిసిల్ల జిల్లా డీఆర్‌డీవోగా బి రవీందర్ శనివారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. సిరిసిల్ల జిల్లా డీఆర్‌డీవోగా పనిచేసిన హన్మంతరావు మాతృసంస్థకు వెళ్లిపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్‌లాల్ ప్రస్తుత ఇన్‌చార్జి డీఆర్‌డీవోగా కొనసాగుతున్నారు. రీజినల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ హైదరాబాద్‌లో పనిచేస్తున్న రవీందర్‌ను జిల్లా డీఆర్‌డీవోగా నియమించగా ఆయన ఇన్‌చార్జి డీఆర్‌డీవో శ్యాంప్రసాద్‌లాల్ నుంచి పదవీ బాధ్యతలను స్వీకరించి జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ షేక్‌యాస్మిన్‌భాషాలను కలిశారు.


పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న రవీందర్

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : సీపీఎస్ రద్దుకోసం సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు హరికృష్ణారెడ్డి అన్నారు. శనివారం సిరిసిల్లలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని ఇప్పటికే 997 మంది పదవీ విరమణ పొందారని వారి కుటుంబాలు దీన స్థితిలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరావు, పెద్దింటి అశోక్‌కుమార్, వంశీకృష్ణ సదానందం, కనకయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి...'

సిరిసిల్ల టౌన్ : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని టీఆర్ఎస్ నాయకుడు బొడ్డు రాజు అన్నారు. శనివారం సిరిసిల్లలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన రోగులను అనేక రకాల వైద్య పరీక్షల పేరుతో అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు ఆసుపత్రులోని ల్యాబ్‌లో పనిచేస్తున్న టెక్నీషయన్లు, మెడికల్ షాపుల నిర్వహణ, అర్హతలేని వారిని నర్సులుగా పనిచేస్తున్నారని అన్నారు. ఆసుపత్రులలో రేట్ ఆఫ్ ప్రైస్ లేకుండా తీసుకుంటున్న ప్రైవేటు ఆసుపత్రులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పూర్ణచందర్, డింపూ, రఫి, ప్రమోద్, రాములు పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టి సారించండి

● ఎమ్మెల్యేలు చొరవతో పనులు పూర్తి చేయించాలి
● జిల్లా నేతల సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్



మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో సమావేశమైన జిల్లా ప్రజాప్రతినిధులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఏడాది తిరిగేసరికి జిల్లావ్యాప్తంగా ప్రతిచోట అభివృద్ధి కనిపించాలి.. ఎక్కడికక్కడ ప్రజలు తమ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని భావించాలి.. అందుకు ఎమ్మెల్యేలందరు చొరవచూపించి తమ తమ నియోజకవర్గంలో మంజూరైన ప్రతి పనిని పూర్తి చేయించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. ప్రత్యేకంగా అభివృద్ధి పనులపై దృష్టి సారించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మూడేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సాధించిందేమిటనే ప్రశ్నలు వేస్తూ విపక్షాలు విమర్శించడం, పలు ప్రాంతాల్లో వివిధ అంశాలపై ఆందోళనలకు పిలుపునివ్వడం నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అభివృద్ధిని వేగవంతం చేసి విపక్షాల విమర్శలకు పనుల ప్రగతే జవాబిచ్చేలా చూడాలని అధికారపక్షం భావిస్తున్నది. అందుకోసం పార్టీ నేతలందరిని సమాయత్తం చేసేందుకు మంత్రి ఈటెల ఇంట్లో కరీంనగర్ జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావుతోపాటు జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీలు కవిత, బాల్క సుమన్, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, పాతూరి సుధాకర్‌రెడ్డి, భాను ప్రసాదరావు, జిల్లాకు చెందిన శాసనసభ్యులు గంగుల కమలాకర్, సోమారపు సత్యనారాయణ, దాస రి మనోహర్ రెడ్డి, పుట్ట మధు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బొడిగె శోభ, రసమయి బాలకిషన్, వొడితెల సతీశ్‌కుమార్, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ సంజయ్ ఈ సమావేశానికి హాజరుకాగా ఎంపీ వినోద్ కుమార్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు గైర్హాజరయ్యారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులన్నింటిని సకాలంలో పూర్తయ్యేలా చూడాలని ఇప్పటి వరకు జారీ అయిన జీవోలన్నీ ముందుంచుకొని వాటి పనుల ప్రగతి ఎలా ఉందో సమీక్షించుకోవాలని, ఒకవేళ పూర్తికాకపోతే ఎందుకు పూర్తికాలేదో ఏ సమస్యలు అందుకు కారణమవుతున్నాయో తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఈటెల, కేటీఆర్ సూచించారు. ప్రధానంగా అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూంల ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి, ఎన్ని టెండర్లు పూర్తి చేశారు. ఎన్ని పనులు ప్రారంభమయ్యాయని తెలుసుకొని మంజూరైన ఇళ్లన్నిటికి టెండర్లు పిలిపించి కాంట్రాక్టర్లతో సమన్వయపర్చుకొని పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందువల్ల ప్రతి నియోజకవర్గంలోనూ ఇళ్లు నిర్మించి చూపించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్లు, మహిళా సంఘాల భవనాలు, కుల సంఘాల భవనాలు నిర్మించేందుకు కనీసం నియోజకవర్గానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని మంత్రి ఈటెలను కోరారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 30 నుంచి 50 కిలోమీటర్ల వరకు పంచాయతీ రోడ్ల నిర్మాణాలకు కూడా నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి మంత్రి ఈటెల సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామన్నారు. ఇక నుంచి ప్రతి నెల జిల్లా ప్రజాప్రతినిధులందరు ఇలాగే సమావేశమై సాధించిన ప్రగతిని సమీక్షించుకోవాలని నిర్ణయించారు. అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి నిరంతరం ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

● కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి హరీశ్‌రావు ఇంట్లో సమావేశం...

గోదావరి నదిపై నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై శనివారం సాయంత్రం నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇంట్లో కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు విపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ అడ్డుతగులుతున్నందున ప్రజాప్రతినిధులందరు వారికి ధీటుగా జవాబిస్తూ ప్రజలకు ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ నెల 22 నుంచి 26 వరకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై పబ్లిక్ హియరింగ్ ఉన్నందున అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు ఈ పబ్లిక్ హియరింగ్‌కు హాజరై ప్రాజెక్టు నిర్మాణంపై తమ తమ అభిప్రాయాలను చెప్పడమే కాకుండా ప్రజలు ఈ ప్రాజెకును సమర్థిస్తూ ఆ సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించేలా చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ నెల 22న కరీంనగర్ రేకుర్తి రాజశ్రీ గార్డెన్‌లో, ఈ నెల 24న మెట్‌పల్లిలోని నరేందర్‌రెడ్డి గార్డెన్‌లో పబ్లిక్ హియరింగ్ ఉన్నందున ప్రజాప్రతినిధులందరు వాటికి హాజరై సానుకూల స్పందన వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ సమావేశానికి ఎంపీ వినోద్ కుమార్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మినహా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులందరు హాజరయ్యారు.

బీజేపీతోనే కరీంనగర్, తెలంగాణ అభివృద్ధి

బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంతోపాటు ఉత్తర తెలంగాణకు గుండెకాయగా ఉన్న కరీంనగర్‌ను అభివృద్ధి చేయడం కేవలం బీజేపీ వల్ల మాత్రమే అవుతుందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధిపర్చడంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పి సుగుణాకర్‌రావు అన్నారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా టీఆర్ఎస్ నేతలు జిల్లాలో ఎలాంటి అభివృద్ధిని చేయకపోగా సొమ్మొకరిది సోకొకరిది అన్నట్లుగా కేంద్రం నిధులతో జరిగిన అభివృద్ధిని తామే చేశామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. జిల్లానుంచి లెదర్‌పార్కు తరలిపోయిందని, ఐటీ పార్కుకు పదెకరాల స్థలం కేటాయించినా ఇప్పటి వరకు దానిని నెలకొల్పలేదని, వ్యవసాయాధారిత పరిశ్రమలకు అవకాశాలు ఉన్నా పట్టించుకోలేదని సుగుణాకర్‌రావు ధ్వజమెత్తారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం బీజేపీ ఉద్యమాలు చేసేందుకైనా సిద్ధమని అన్నారు.

కరీంనగర్‌పై కేసీఆర్, కేటీఆర్‌ల చిన్నచూపు

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు రాజకీయ భిక్ష పెట్టిన కరీంనగర్ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని, అన్నం పెట్టిన ఇక్కడి ప్రజలే మీకు సున్నం పెడతారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. తాము ఢిల్లీకి వెళ్లి పత్తి రైతులకు ధర కల్పించడం కోసం కొనుగోలు కేంద్రాలను పెంచాలని కోరామని ఇందుకు కేంద్ర జౌళిశాఖ మంత్రి స్మృతి ఇరానీ సానుకూలంగా స్పందించారని అన్నారు. రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు 90 ఉండగా వీటిని 150కి పెంచాలని తాము కోరామని ఆ మేరకు జిల్లాలో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు ప్రతిపాదనలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి-కరీంనగర్-నిజామాబాద్ రైలు మార్గాన్ని పూర్తి చేసి విద్యుద్దీకరణకు 84 కోట్లు కేటాయించిందని, కరీంనగర్‌ను హైదరాబాద్‌తో అనుసంధానం చేసేందుకు మోదీ ప్రభుత్వం మనోహరాబాద్ రైలు మార్గానికి అధిక నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ రైలు మార్గాన్ని తామే సాధించామని గొప్పలు చెప్పుకునే ఎంపీ వినోద్ కుమార్, టీఆర్ఎస్ నేతలు కేవలం 29 కిలోమీటర్లు మాత్రమే భూసేకరణ చేసి ఇచ్చారని ఈ కారణంగానే ఆ మేరకే టెండర్లు పిలిచారని అన్నారు. ప్రభుత్వం ఈ రైలు మార్గం కోసం ఇస్తానన్న భూమిని కొనుగోలు చేయడంలో జాప్యం, అలసత్వం ఉన్నాయని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు కన్నబోయిన ఓదెలు, లింగంపల్లి శంకర్, బోళ్ల వేణుగోపాల్, కిశోర్, సుజాతరెడ్డి, సిబ్బిడి అనిత, మిర్యాల్‌కార్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో కొత్తగా సభ్యులుగా నియమితులైన కన్నబోయిన ఓదెలు, లింగపల్లి శంకర్‌ను ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాల్వ నర్సయ్య, చిరు వ్యాపారుల సంఘం నాయకుడు ఠాకూర్ తిరుమల్ సింగ్ సన్మానించారు.



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఓదెలును అభినందిస్తున్న సుగుణాకర్‌రావు, నాయకులు

రుబెల్లా టీకా వికటించి విద్యార్థినికి అస్వస్థత



అస్వస్థతకు గురైన విద్యార్థిని

ఓదెల: రుబెల్లా టీకా వికటించి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఒకటో క్లాస్ చదువుతున్న ఆకినపల్లి రక్షిత అనే విద్యార్థిని శనివారం తీవ్ర అస్వస్థతకు గురైంది. ప్రభుత్వ వైద్యసిబ్బంది కొంతమందికి తట్టు నివారణ కోసం వివిధ పాఠశాలల్లోరు బెల్లా టీకాలు వేశారు ఈ సమయంలో ఇక్కడి ప్రైవేటు పాఠశాలకు చెందిన రక్షితకు కూడా టీకా వ్యాక్సిన్ వేయడంతో ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికి నోటి నుంచి నురుగులు వచ్చాయి. కుటుంబ సభ్యులు ఆందోళన చెంది 108 ద్వారా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు.

కోతిని మింగిన కొండచిలువ

స్థానికుల చేతిలో హతం

జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి గ్రామశివారులోని చెరువుకట్ట సమీపంలో శనివారం కోతిని కొండచిలువ మింగింది. గమనించిన స్థానికులు కొండచిలువను పట్టుకుని చంపివేశారు. గ్రామంలోని రైతులు తమ మొక్కజొన్న తోటలలోకి పనుల నిమిత్తం వెళ్లారు. అక్కడ కోతిని మింగుతూ కొండచిలువ కనిపించిందని స్థానికులు పేర్కొన్నారు.

బంగారు గొలుసు అపహరణ



బాధితురాలు మల్లమ్మ

జమ్మికుంట: గుర్తు తెలియని దుండగులు ఇద్దరు తమ మాయ మాటలతో ఓ వృద్ధురాలి మెడలో నుంచి నాలుగు తులాల బంగారు గొలుసును శనివారం అపహరించారు. ఈ సంఘటన పట్టణ పరిధిలోని ఎంప్లాయీస్ కాలనీలో శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎంప్లాయీస్ కాలనీకి చెందిన వట్టపల్లి మల్లమ్మ అనే వృద్ధురాలు తెల్లవారు జామున ఇంటి ముం దు ఊడుస్తోంది. వృద్ధురాలిని గమనించిన దుండగులు ద్విచక్రవాహనంపై అక్కడే తిరిగారు. తర్వాత కొద్ది సేపటికి మల్లమ్మ వద్దకు వచ్చి అమ్మ కాలుకు దెబ్బతగిలింది కొన్ని మంచినీళ్లు కావాలంటూ మాటలు కలిపాడు. ఇది నమ్మిన మల్లమ్మ నీళ్లు తెచ్చిచ్చిన వెంటనే సదరు దుండగుడు ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసు లాక్కున్నాడు. అప్పటికే ద్విచక్రవాహనంపై సిద్ధంగా ఉన్న మరో దుండగుడు సహాయంతో అక్కడి నుంచి జారుకున్నారు. స్థానికులు గమనించి వెం బడించినా ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్లు ఇవ్వకుండా సింగరేణి వేధింపులు

మాజీ కార్మికుడి ఆత్మహత్య



నర్సయ్య (ఫైల్ ఫొటో)

గోదావరిఖని: తమకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లాడనే కారణంతో సింగరేణి యాజమాన్యం రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా మాజీ కార్మికుడిని వేధింపులకు గురి చేసింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధలతో గోదావరిఖని చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ కార్మికుడు వేముల నర్సయ్య(63)శనివారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు...

నర్సయ్య సింగరేణి పవర్ హౌస్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేసేవాడు. 2008లో పదవీ విరమణ చేయాలంటూ యాజమాన్యం నోటీసులు ఇచ్చింది. తనకు వయసు తక్కువగా ఉన్నా రికార్డుల్లో వయసు ఎక్కువగా పడిందంటూ నర్సయ్య కోర్టును ఆశ్రయించాడు. విచారణ జరిపిన కోర్టు నర్సయ్యకు 7ఏళ్ల సర్వీస్ పెంచుతూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఉద్యోగంలో కొనసాగిన నర్సయ్య 2015 ఏప్రిల్‌లో పదవీవిరమణ చేశాడు. అతడికి సంస్థ నుంచి రావాల్సిన బెనిఫిట్లు ఇచ్చేందుకు యాజమాన్యం నిరాకరించింది. కోర్టుకు వెళ్లావు కనుక బెనిఫిట్ల కోసం కోర్టుకే వెళ్లు అంటూ ఇబ్బంది పెట్టినట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. పెద్ద కూతురుకు పెళ్లై ఒక పాప కూడా ఉంది. కుటుంబ కలహాలతో ఆమె పుట్టింట్లోనే ఉంటోంది.

సింగరేణిలో పదవీవిరమణ చేసిన తరువాత కూడా డబ్బులు రాకపోవడం, కూతురు పుట్టింట్లోనే ఉంటుండడంతో మనస్థాపానికి గురైన నర్సయ్య శనివారం ఇంట్లో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి భార్య ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్ఐ దేవయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డీఈవోను అడ్డుకున్న విద్యార్థులు, గ్రామస్థులు

● బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉద్రిక్తం


డీఈవోను నిలదీస్తున్న బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, విద్యార్థులు

పెద్దపల్లి రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలో మూసివేసిన ప్రభుత్వ పాఠశాలను తెరిపించాలంటూ శనివారం సుమారు మూడు గంటల పాటు పాఠశాలలో ఉద్రిక్త వాతవరణం నెలకొంది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని స్కూల్ మూసి వేసి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద ఇతర ప్రాంతాలకు, విద్యార్థులను వేరే పాఠశాలలకు తరలించిన విషయం తెలిసిందే. గ్రామానికి ఏ అధికారి వచ్చినా.. ఏప్రజాప్రతినిధి వచ్చినా మాబడి గు రించి తేల్చి మిగితా కార్యక్రమాలని ఆందోళనలు కొనసాగాయి. ప్రతి రోజు నిరసనలతో పంచాయతీ హైకోర్టు వరకు చేరుకుంది. అయితే ఇదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు చేపట్టారు. గ్రామస్థులు మాత్రం బడి గురించి ఇక్కడ జడ్జిలు తమకు న్యాయం చేసేందుకు వచ్చారనుకుని ఊరంతా అక్కడికి చేరుకుంది. అప్పటి వరకు తమ సమస్య గురించి చర్చకు రాలేదు.ఇంతలో జడ్జి పట్టాభి రామారావు స్వయంగా మేం బడి సమస్య పరిష్కారానికి రాలేదని న్యాయవిజ్ఞన సదస్సుకే వచ్చామని తెలియజేశారు. ఎందుకు మూసి వేశారో వివరాలు తెలుసుకొని పరిశీలిస్తామని తెలిపారు. ఇంతలో గ్రామస్థులు మాబడి గురించి న్యాయం జరిగిన తరువాతే మిగితా కార్యక్రమాలు నిర్వహించాలని జడ్జిని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలు, విద్యార్థులు గ్రామస్థులు స్కూల్ మూసి వేసిన విషయం జడ్జికి వివరించారు. డీఈవో వెంకటేశ్వర్‌రావును బడి మూసి వేయడానికి గల కారణాలను జడ్జిలు పట్టాభి రామరావు, రాజేందర్‌లు అడిగి తెలుసుకున్నారు. అయినా గ్రామస్థులు, విద్యార్థులు జడ్జి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య నేను తేల్చేది కాదని ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటారని జడ్జిలు పేర్కొన్నారు. అవసరమయితే విద్యా కమిటీ చైర్మన్, సర్పంచ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు. అనంతరం అక్కడి నుంచి జడ్జిలు వెళ్ళిపోయిన అనంతరం డీఈవో కారుకు అడ్డుకుని ధర్నా చేపట్టారు. పాఠశాల హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్‌కు తెలియజేయకుండా ఎవరి వత్తిడి వల్ల స్కూల్ మూసివేశారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. మా పిల్లల భవిష్యత్ నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రిపుల్ ఐటీలో ఏడు సీట్లు సాధించి న మా పాఠశాలను ఏలా మూశారని ప్రశ్నించారు. వారం రోజుల్లో పాఠశాల తెరువకపోతే మా పిల్లల ను మీ ఇంటికి తీసుకు వస్తామని హెచ్చరిం చారు. లేదంటే అందరం ఇక్కడే పురుగుల మందు తాగి చస్తామన్నారు.

ఎక్కడికి వెళ్ళిన ఇంగ్లీష్ అవసరమవుతున్నదని ఇక్కడ ఇంగ్లీష్ మీడియం నెలకొల్పేందుకు ప్రభుత్వానికి డీడీలు తీసి అప్పగించినట్లు వివరించారు.బడి తెరిచి ఇంగ్లీష్ మీడియం విద్యనందించే ఏర్పాటు చేస్తే గ్రామం నుంచి ఒక్క విద్యార్థి కూడా బ యటకు వెళ్ళి చదువనీయమని సవాల్ చేశారు. సోమవారం డిప్యూటేషన్‌మీద ఒక్క హెచ్‌ఎం, ఇద్దరు టీచర్లతో పాఠశాలను తెరిపిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళనలో సర్పంచ్ మేకల రాజయ్య, ఎంపీటీసీ కుమారస్వామి, విద్యాకమిటీ చైర్మన్ రమేష్, తోట కాంతయ్య, మల్లేశం, తిరుపతి, మేకల భాస్కర్, వెంకన్న, పిడుగు శ్రీనివాస్, ఎల్లయ్య, బాల సాని లెనిన్, కాంపెల్లి చంద్రశేఖర్, వేల్పుల మురళి, రాజయ్యతో పాటు విద్యార్థులు, గ్రామస్థులున్నారు.

నెల రోజుల్లో వెల్‌నెస్ సెంటర్‌లో వైద్యసేవలు

● ఈహెచ్‌ఎస్, జేహెచ్‌ఎస్ సీఈవో డాక్టర్ పద్మ


ఆసుపత్రిలో పరిశీలిస్తున్న ఈజీహెచ్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పద్మ

సుభాష్‌నగర్: నెలరోజుల్లో వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య సేవలు ప్రారంభిస్తామని ఎంప్లాయిస్ హెల్త్ స్కీం, జర్నలిస్టు హెల్త్ స్కీం సీఈవో డాక్టర్ పద్మ తెలిపారు. శనివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించారు. అందులోని పాత ఎన్‌ఐసీయూ వార్డులో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాద్‌లో నాలుగు, సిద్దిపేటలో ఒక వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్య సేవలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే వివిధ జిల్లాలను పర్యటించి వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుకు తగిన భవనాలను పరిశీలిస్తున్నామన్నారు. వెల్‌నెస్ సెంటర్‌లో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, పీడియాట్రిక్, డెంటల్, ఆప్తాల్మాజి, పిజియోథెరపి వైద్యులుంటారని తెలిపారు. ఇందులో ఎక్స్‌రే, ఇసీజీ, అల్ట్రాసౌండ్, ల్యాబ్ వంటి పరీక్షలు కూడా నిర్వహిస్తారని తెలిపారు. సిటి స్కాన్, ఎంఆర్‌ఐ ఉన్న ఆసుపత్రితో ఒప్పందం కుదుర్చుకుంటామని తెలిపారు. వైద్యంకోసం హైదరాబాద్ లాంటి నగరాలకు రాకుండా ఆ స్థాయి వైద్యసేవలు అందించే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు కార్పొరేట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో కూడా ఒప్పందం చేసుకొని ఇన్‌పెషంట్లకు వైద్య సేవలందిస్తామని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకంలో 24 ఆసుపత్రులు పని చేస్తున్నాయని ఆయా ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు, వైద్య సేవలు అందుబాటులో ఉండి వాటితో ఒప్పందం చేసుకునే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. ఎవరికైనా శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ రెఫర్ చేస్తే వారికి అక్కడే వైద్యం అందిస్తామని తెలిపారు. ఆమె వెంట ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నాగిశేఖర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

26 నుంచి రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు

పెద్దపల్లి కల్చరల్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కల్యాణ మండపం, రిక్రియేషన్ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్రస్థాయి చెస్ పోటీలను నిర్వహించనున్నట్లు కరీంనగర్, పెద్దపల్లి చదరంగ జిల్లా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు మోసం అంజయ్య, గడ్డాల శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26, 27 తేదీలలో నిర్వహించే పోటీలకు స్థానిక జిల్లా అభ్యర్థులు రూ.250 ఎంట్రీ ఫీజు, ఇతర జిల్లాల వారికి రూ.300 చెల్లించాలన్నారు. అలాగే ఇతర జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతి సౌకర్యంతోపాటు భోజన సౌకర్యం ఉంటుందన్నారు. ఓపెన్ కాంపిటిషన్‌లో 20 నగదు బహుమతులు ఉంటాయని, మొదటి బహుమతి 5 వేల నుంచి 20వ బహుమతి రూ.400ల వరకు ఉంటుందన్నారు. ఈ నెల 26 లోపల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులు చెస్‌బోర్డు వెంట తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8919841557, 9515342207 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట

● డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

కమాన్‌పూర్ : సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసి అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మండల కేంద్రంలోని ఆది వరహాస్వామి ఆలయం కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగున్నరకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష బంగారు తెలంగాణ కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రాన్ని సశ్యశామలంగా చేయాలనే సంకల్పంతో కోటి ఎకరాలకు నీరందించే దిశగా కేసీఆర్ వృధాగా పోతున్న గోదావరి వరద నీటితో మేడిగడ్డ, అన్నవరం, సుందిల్ల బ్యారేజీ లను ఏర్పాటు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ కార్యక్రమాలు దేశం లోనే గొప్ప కార్యచరణగా పేరుపొందాయని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచుల ఆత్మగౌరం కోసం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందించే ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సరఫరా లేక పంటపొలాలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే నేడు టీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తుందని అన్నారు. రైతాంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రైతులకు ఎరువుల భారం కాకుండా రెండు పంటలకు ఎకరానికి ఎనిమిది వేల రూపాయలు ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలు కల్పిస్తూ ఒక్కో విదార్థికి సంవత్సరానికి ఒక లక్షా ఇరవై వేల రూపాలయలు ఖర్చు చేస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం నేడు గొల్లకుర్మలకు సబ్సిడీపై గొర్లను, మత్సకారులకు చేపపిల్లలు, నాయి బ్రాహ్మణులకు అధునాతనమైన హేర్‌సెలూన్‌లకు రుణాలను, రజకులకు దోబిఘాట్‌ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మరో రెండెళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని బగారు తెలంగాణ రాష్ట్రంచేయడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం కార్యాచరణ చేపడుతూ ముందుకు సాగుతుందని అన్నారు. సమావేశంలో ఎంపీపీ ఇనగంటి ప్రేమలత , జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, మంథని సర్పంచ్ పుట్టశైలజ, టీబీజికెఎస్ ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, సర్పంచ్‌కొంతం సత్యనారా యణ, ఆకుల బాపు ఎంపీటీసీలు గంట వెంకటరమణా రెడ్డి, దేవి శ్రవంతి-లక్ష్మినర్సయ్య, అనురాధ,ఉపస ర్పంచ్ ఖలీమెద్దీన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, రమేష్, తాటికొండ శంకర్‌లు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.


మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యాక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రజా సమస్యలపై స్పందించాలి

● ఉద్యోగులను అభినందించిన ఎస్పీ విశ్వజిత్ కంపాటి



ఏఎస్ఐ రామచంద్రంకు బహుమతి అందజేస్తున్న ఎస్పీ

సిరిసిల్ల రూరల్ : విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించడంతోపాటు ప్రజాసమస్యల పట్ల స్పందించి న్యాయం చేయాలని ఎస్పీ విశ్వజిత్ కంపాటి అన్నారు. సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో అధునాతనంగా నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని శనివారం సాయంత్రం ఎస్పీ విశ్వజిత్ కంపాటి సందర్శించారు. అందులో ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్‌రూం, ఫ్యామిలి కౌన్సెలింగ్ గదులతో పాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం నూతన భవన నిర్మాణంలో సహాయ సహకారాలు అందించిన ఏఎస్ఐ పిల్లి రామచంద్రం, కానిస్టేబుళ్లు నీలం జగదీశ్వర్, పిల్లి చంద్రమౌళి, ఎండీ ఖాసీ, హోంగార్డు పద్మారెడ్డిలను అభినందించడంతో పాటు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్మార్ట్ స్టేషన్‌లో పనిచేసే ఉద్యోగులందరూ స్మార్ట్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ అవధాని, టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఎస్బీ సీఐ వెంకటస్వామిలు ఉన్నారు.

అవినీతికి సంబంధించి తిరుగులేని సాక్ష్యాలు తెచ్చాం..

● తప్పుడు ప్రచారం చేస్తే కేసులు పెట్టండి ● పీసీసీ అధికార ప్రతినిధి ఉమేశ్‌రావు



మాట్లాడుతున్న ఉమేశ్‌రావు

ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ విజయ రామారావు అవినీతికి సంబంధించి తన దగ్గర తిరుగులేని సాక్ష్యాలున్నాయని పీసీసీ అధికార ప్రతినిధి చీటి ఉమేశ్ రావు పేర్కొన్నారు. ముస్తాబాద్‌లో శనివారం విలేకరులతో ఉమేశ్‌రావు మాట్లాడారు. చర్చకు సిద్ధమైతే ఎందుకు ముందస్తు అరెస్టులు చేశారని ప్రశ్నించారు. ఆధారాలతో చర్చకు వస్తే చిత్తు కాగితాలని ఆరోపించారన్నారు. తన దగ్గర పూర్తిస్థాయిలో తిరుగులేని సాక్ష్యాలున్నాయన్నారు. తన దగ్గర ఉన్న డాక్యుమెంట్స్ తప్పు అయితే కేసులు పెట్టండన్నారు. అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా ఇతరులతో మాట్లాడితే తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తనకోసం కాకుండా ప్రజల కోసం వివరణ ఇవ్వాల్సిన బాధ్యత అధికార పార్టీ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా విజయరామారావుపై ఉందన్నారు. తన సవాల్‌ను స్వీకరించి ఎలక్ట్రానిక్ మీడియాలో లేదా, ముస్తాబాద్ పత్రిక మిత్రుల సమక్షంలో, ప్రజల సమక్షంలో, ఎక్కడైనా చర్చవేదికకు సిద్ధం అని సవాల్ విసిరారు. చర్చకు తానొక్కడినే వస్తానని సూచించారు. విజయరామారావు అవినీతి పాల్పడారనే అంశం పై తాను సాక్ష్యాలతో ముందుకు వచ్చానన్నారు. అవినీతికి పాల్పడిన వారికి బేడీలు పెట్టిస్తానని.. రాజకీయ సమాధి చేస్తానని అంతవరకు రాజీలేని పోరా టం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి ఓరుగంటి తిరుపతి, మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, పట్టణ అధ్యక్షుడు బండారి రమేశ్, ఆగుళ్ల రాజేశం, మండల అధికార ప్రతినిధి బైతీ నవీన్, దీటి నర్సింలు, తుపాకుల శ్రీనివాస్‌గౌడ్, కేసుగాని రాజయ్య, గణేశ్ పాల్గొన్నారు.

డీఎస్ఈ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న పారం లక్ష్మినారాయణ

వేములవాడ టౌన్ : ఈనెల 21న హైదరాబాద్‌లోని డీఎస్ఈ కార్యాలయా న్ని ముట్టడిస్తున్నామని.. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయ కులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పారం లక్ష్మినారాయణ అన్నారు. వేములవాడ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్‌లో శనివారం రూరల్, అర్బన్ మండలాల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ తమ ప్రధాన డిమాండ్స్ అయి న జీఓ నంబర్ 342కు విరుద్ధంగా వచ్చిన మెమో 26559ను వెంటనే రద్దు చేయాలని, అన్యాయపు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు స్వచ్ఛం దంగా తరలివచ్చి ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మెడిపట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నలకు జవసత్వాలు

● రాష్ట్ర టెక్స్‌టైల్ పాలసీతో చిగురిస్తున్న ఆశలు
● సిరిసిల్లకు రానున్న అనుబంధ పరిశ్రమలు
● కార్మికులకు చేతినిండా పని

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : నేతన్న బతుకులకు మళ్లీ జవసత్వాలు నింపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. నేతన్నలకు చేతినిండా పనికల్పిస్తూ ఆశలు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన రాష్ట్ర టెక్స్‌టైల్ పాలసీతో మరింత ఊపునిచ్చింది. ఈ పాలసీ వల్ల సిరిసిల్లకు కొత్తగా అనుబంధ పరిశ్రమ లు రానున్నాయి. భారీ రాయితీలు ప్రకటించడంతో పాటు వ్యాట్, సీఎస్టీ, జీఎస్టీలపై కూడా రాయితీలు ఇచ్చింది. పలు ప్రోత్సాహకాలను ప్రకటించింది. దీంతో సిరిసిల్ల వస్త్రపరిశ్రమ పారిశ్రామికంగా అభివృద్ధి చెందనుంది.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన టెక్స్‌టైల్ పాలసీలో సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమను క్లస్టర్‌గా చేర్చారు. దీనివల్ల 40 వేల మరమగ్గాలు ఉన్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆధునికత వైపు అడుగులు వేసే అవకాశం లభించింది. మరమగ్గాల ఆధునికీ కరణకు భారీ రాయితీలకు అందిస్తున్నారు.. కేంద్రం అందించే రాయితీకి తోడు మిగతా రాయితీని రాష్ట్ర ప్రభుత్వం భరించి పూర్తిగా ఉచితంగానే లో టెక్నాలజీతో ఉన్న మరమగ్గాలను అధునీకరించ నుంది. మరోవైపు సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమపై ఆధారపడ్డ కార్మికులకు చేతినిండా పని కల్పించే దిశగా రూ.225 కోట్ల విలువైన రాజీవ్ విద్యామిషన్, సంక్షేమ ప్రభుత్వ శాఖలు, కేసీఆర్ కిట్, కేజీవీబీలకు కావాల్సిన బట్టలతో పాటు బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు అందించే చీరల ఉత్పత్తిని కూడా సిరిసిల్లలోనే తయారు చేయిస్తున్నారు. బతుకమ్మ చీరల కోసం రూ.120 కోట్ల విలువైన 6 కోట్ల మీటర్ల చీర ఉత్పత్తి జరుగుతోంది.

మరోవైపు టెక్స్‌టైల్ జోన్ గా మార్చే ప్రతిపాదనల్లో భాగంగా ప్రభుత్వం సిరిసిల్లకు అనుబంధ పరిశ్రమగా త్వరలోనే సిరిసిల్ల మండలం సర్దాపూర్‌లో 60 ఎకరాల్లో రూ.30 కోట్ల వ్యయంతో అపెరల్ పార్కును ప్రారంభించనుంది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా దీనికి శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల నేత కుటుంబాల్లోని 5 వేలమంది మహిళలకు రెడీమేడ్ వస్త్రాల తయారీ ద్వారా ఉపాధి లభించనుంది. సిరిసిల్ల మరమగ్గాల కార్మికులను యజమానులుగా మార్చే బృహత్తర కార్యక్రమానికి కూడా కొత్తగా ప్రకటించిన టెక్స్‌టైల్ పాలసీ ఊతం ఇవ్వనుంది. ప్రతి కార్మికునికి ఉచితంగా వర్క్‌షెడ్‌లను నిర్మించి నాలుగు మరమగ్గాల చొప్పున 50 శాతం రాయితీతో మంజూరు చేయనున్నారు. ఇప్పటికే మండేపల్లి శివారులో 84 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 7 వేల మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసినా అనుబంధ పరిశ్రమలు లేకపోవడంతో 2 వేల మందికి మాత్రమే ఉపాధి లభిస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకోని ఉమ్మడి వసతుల కేంద్రం, ప్రాసెసింగ్ యూనిట్ యారన్ డిపోలను కూడా మంజూరు చేశారు.

భారీ ప్రోత్సాహాలతో తరలిరానున్న పరిశ్రమలు

తెలంగాణ ప్రభుత్వం టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టడానికి.., పరిశ్రమలు స్థాపించడానికి టెక్స్‌టైల్, అపెరల్ ఇన్సెంటివ్ పాలసీని ప్రకటించింది. ఇందులో పారిశ్రామిక వేత్తలకు అనేక ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఐదేళ్లపాటు జీఎస్టీ లాంటి పన్నులో కూడా మినహాయింపు ఇచ్చారు.



మరమగ్గాల కార్మికులు

విద్యుత్ టారిఫ్‌లో రాయితీలు ఇవ్వడంతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు భూమి ఖర్చులను కూడా ప్రభుత్వం భరించడానికి సిద్ధం కావడంతో సిరిసిల్ల లాంటి వస్త్ర పరిశ్రమ కేంద్రంలో మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పరిశ్రమ స్థాపించి ఉత్పత్తి ప్రారంభమైన నాటినుంచి ఐదేళ్లపాటు రాయితీలు వర్తించనున్నాయి. ఏడేళ్లపాటు పన్నుల మినహాయింపు, టెక్నికల్ టెక్స్‌టైల్ విభాగంలో 0.5 అదనపు ప్రయోజనాలు అందించనున్నారు. పరిశ్రమలకు విద్యుత్, నీటిపై 50 శాతం లేదా 50 వేల వరకు మూడేళ్ల పాటు రాయితీలు ఉండడంతో సిరిసిల్లలో ప్రాసెసింగ్ యూనిట్‌లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం సిరిసిల్లలో లోటెక్నాలజీతో ఉన్న యంత్రాల స్థానంలో కొత్త టెక్నాలజీతో ఉన్న వాటిని అమర్చుకుంటే రూ 10 లక్షల వరకు లేదా 50 శాతం సబ్సిడీ లభించనుంది. ఎగుమతులు, దిగుమతులపై కూడా మొదటి రెండేళ్లకు 70 శాతం, మూడు, నాలుగేళ్లలో 50 శాతం, ఐదోసంవత్సరంలో 25శాతం రాయితీ ఉంది. ప్రస్తుతం సిరిసిల్లకు గుజరాత్, మహరాష్ట్ర నుంచి నూలు, ముడి సరుకులను దిగుమతి చేసుకుంటున్నారు. ఈ రాయితీ ఎంతో ఉపయోగపడనుంది.

సిరిసిల్లలో ఇప్పటికే ఇంటిగ్రేటేడ్ టెక్స్‌టైల్ పార్కు, అపెరల్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. పారిశ్రామికవేత్తలను ఆకర్షించే విధంగా ఇందులో ప్లాట్లను కేటాయించనున్నారు. పార్కుల్లో మొదట పరిశ్రమ ఏర్పాటు చేసేవారికి స్థలం వ్యయంలో 50 శాతం లేదా రూ.20 లక్షల రాయితీ ఇస్తారు. టెక్నికల్ టెక్స్‌టైల్ పరిశ్రమకు అదనంగా రూ.10 లక్షల వరకు లేదా 25శాతం రాయితీ లభించనుంది. పరిశ్రమల్లో కామన్ ఇంప్లూయేంట్ ట్రీట్‌మెంట్ ప్లాన్ ఏర్పాటు చేయనున్నారు. వృత్తి శిక్షణ కోసం ప్రతి ఉద్యోగిపై 3 వేల నుంచి 5 వేల వరకు చెల్లిస్తారు. ఇప్పుడిప్పుడే సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమ బడా యజమానుల చేతి నుంచి చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు, కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్న క్రమంలో కొత్త పాలసీతో మరింతగా మెరుగుపడే అవకాశాలు కలగనున్నాయి.

విద్యుత్ రాయితీలు

సిరిసిల్లలో ఇప్పటికే మరమగ్గాల పరిశ్రమకు ప్రభుత్వం 50 శాతం కరెంట్ సబ్సిడీ అందిస్తోంది. యూనిట్లతో సంబంధం లేకుండా బిల్లులో 50 శాతం రాయితీ ఇస్తుండగా ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పాలసీ వల్ల విద్యుత్ టారిఫ్ కూడా కొత్త పరిశ్రమలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఏ1, ఎ2 కేటగిరిలో ఒక రూపాయి యూనిట్‌ను విద్యుత్‌ను అందిస్తే, ఏ3 కేటగిరిలో రూ 1.50 కి యూనిట్, ఏ4లో రూ 1.75 యూనిట్, ఏ5లో రూ 2లకు యూనిట్‌ను అందించనున్నారు.

బతుకమ్మ చీరల ఉత్పత్తిలో ఇతరులకు అవకాశం

● సిరిసిల్లలో 2.75 కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తి ● సెప్టెంబర్ 5 లోగా చీరల ఉత్పత్తి పూర్తి చేయాలి
● బతుకమ్మ చీరలతో కార్మికులకు చేతి నిండా పని ● చేనేత జౌళి శాఖ రాష్ట్ర డైరెక్టర్ శైలజరామయ్యార్



మాట్లాడుతున్న రాష్ట్ర డైరెక్టర్ శైలజ రామయ్యార్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : సిరిసిల్లకు ఇవ్వగా మిగిలిన బతుకమ్మ చీరల ఉత్పత్తి కాంట్రాక్టులో 2.36 కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తిని ఇతర ప్రాంతాలకు ఇవ్వనున్నట్లు చేనేత జౌళి శాఖ రాష్ట్ర డైరెక్టర్ శైలజరామయ్యార్ అన్నారు. శనివారం సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ భవనంలో మ్యాక్స్ సొసైటీలు, ఎస్ఎస్ఐ యూనిట్ యజమానులతో బతుకమ్మచీరల ఉత్పత్తిని సమీక్షించారు. సిరిసిల్ల పవర్‌లూం వస్త్ర పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్డర్లతో చేతినిండా పని కలుగుతోందన్నారు. బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీరలు అందించడానికి ప్రభుత్వం రూ 120 కోట్లతో 6.11 కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తికి సిరిసిల్లకు అవకాశం ఇచ్చిందన్నారు. సెప్టెంబర్ 5 లోగా బట్ట ఉత్పత్తి పూర్తి చేయాలని శైలజరామయ్యార్ కోరారు. కానీ సిరిసిల్లలో ఇప్పటివరకు 2.75 కోట్ల మీటర్ల బట్టను ఉత్పత్తి చేశారని పేర్కొన్నారు. మిగతా బట్ట ఉత్పత్తిలో కోటి మీటర్లను గడువులోగా అందించగలమని ఉత్పత్తిదారులు పేర్కొన్నారన్నారు. మిగతా 2.36 కోట్ల మీటర్ల బట్టను ఇతర ప్రాంతాల నుంచి ఉత్పత్తి చేసి కొనుగోలు చేస్తామని డైరెక్టర్ పేర్కొన్నారు. అన్ని రకాల వస్త్రాలను ఉత్పత్తి చేయడానికి ముందుగానే క్యాలెండర్ రూపంలో ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికే రూ.225.47 కోట్ల విలువైన బట్టను ప్రభుత్వం కార్మికుల నుంచి కొనుగోలు చేసిందని వివరించారు. కార్మికులకు పనిలేదని ఖాళీగా ఉండే రోజులు ఉండవని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జౌళిశాఖ జేడీ పూర్ణచందర్‌రావు, సిరిసిల్ల జిల్లా ఏడీ అశోక్‌రావు, ఏడీ త్రిమూర్తికుమార్, జీఎం యాదగిరి., డీవో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్

గంభీరావుపేట : గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మల్లారపు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురుకుల పాఠశాలల్లో అరకొర వసతులతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గురుకుల పాఠశాలలకు అటు పక్క భవనాలు, ఇటు సౌకర్యాలు లేక విద్యార్థులు టీసీలు తీసుకొని వెళ్ళి పోతున్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, నీటి వసతి లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే పెట్టుకుని గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్త గురుకులాలకు పక్క భవనాలను నిర్మించి, పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గురుకులాల్లో ఖాళీగా ఉన్నా టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టలను వెంటనే భర్తీచేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కల్యాణ్‌కుమార్, నాయకులు ప్రవీణ్, రాకేష్, ప్రణిత్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

చిట్టీస్

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్



ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఊరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



జవాబులు

చెప్పగలరా? : నీడ

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి

జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

రంగులు దిద్దండి



దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా** ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
Big Cinemas బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
Big Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా
ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

RAGHUVARAN IS BACK

ఈనెల **25**న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట | **విశ్వరూప** 70 ఎ/సి - కొత్తగూడెం
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్ | **రాజా** డీలక్స్ ఎ/సి - కరీంనగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్ | ASIAN **శ్రీదేవి** ఎ/సి - హన్మకొండ
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్ | GEETHA ASIAN **గీతా** ఎ/సి - నిజామాబాద్

త్వరలో: **వెంకటేశ్వర** ఎ/సి - మరిపెడ, **వెంకటేశ్వర** - తిరుమలగిరి

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Big Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** - కరీంనగర్ | SVC **దేవి** - జనగాం | SVC **రామకృష్ణ** - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి



శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 6.15,9.15

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

చత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో చత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాల్ రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డురకిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్

శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది.



'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.



రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction [1-5] : What value should come in place of the question mark [?] in the following questions?

1. $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right\} \div \left\{(14)^2 \times (529)^{\frac{1}{2}}\right\} = ?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. $-676.76 + 1237 + 897.34 - ? = 1294.25$
   (1) 168.2 (2) 164.2 (3) 164.2 (4) 164.8
   (5) None of these

5. $\frac{(22 \times 5 + 8^2 + 4^2)^2}{12 \times 25 \times 6 + 36 \times 2} + \frac{85 \times 240 \times 750}{51 \times 8 \times 100} + \frac{800 \times 289}{17 \times 25} = ?$
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction [6-10]: Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student → Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Banking (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Prid	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Prid in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is approximately what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Prid in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate approx percentage of Poonam considering all the six subjects?
    (1) 47% (2) 54% (3) 57% (4) 50%
    (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
    (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
    (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
    (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
    (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 125 ?
    (1) 235 (2) 293 (3) 200 (4) 220 (5) 226
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
    (1) 4 (2) 3 (3) 5 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
    (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
    (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
    (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
    (5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
   $\Rightarrow \frac{66 \times \sqrt{?}}{78} = 11$
   $\Rightarrow \sqrt{?} = \frac{78 \times 11}{66} = 13$
   $\therefore ? = 169$

2. (1) $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
   $= \frac{9}{2} + \left(1 \times \frac{9}{26}\right) - \frac{40}{13}$
   $= \frac{9}{2} + \frac{9}{26} - \frac{40}{13}$
   $= \frac{117 + 9 - 80}{26}$
   $= \frac{46}{26} = \frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right] \div \left[(14)^2 \times (529)^{\frac{1}{2}}\right]$
   $= (21 \times 207 \times 7) \div (196 \times 23)$
   $= \frac{21 \times 207 \times 7}{196 \times 23} = 6.75$

4. (5) $-676.76 + 1237 + 897.34 - ? = 1294.25$
   $\Rightarrow 1457.58 - ? = 1294.25$
   $\Rightarrow ? = 1457.58 - 1294.25$
   $= 163.33$

5. (4) $\frac{(22 \times 5 + 8^2 + 4^2)^2}{12 \times 25 \times 6 + 36 \times 2} + \frac{85 \times 240 \times 750}{51 \times 8 \times 100} + \frac{800 \times 289}{17 \times 25}$
   $= \frac{(110 + 64 + 16)^2}{100} + 375 + 544$
   $= \frac{36100}{100} + 919$
   $= 919 + 361 = 1280$

(6-10) :

6. (3) Required total
   $= 150 \times \frac{70}{100} + 120 \times \frac{50}{100} + 50 \times \frac{56}{100} + 50 \times \frac{58}{100} + 100 \times \frac{57}{100} + 200 \times \frac{54.5}{100}$
   $= 105 + 60 + 28 + 29 + 57 + 109$
   $= 388$

7. (4) Required average
   $= \frac{50}{5 \times 100} \times (52 + 56 + 70 + 64 + 48)$
   $= \frac{1}{10} \times 290$
   $= 29$


8. (2) Required percentage (%)
   $= \left[\frac{50 \times \frac{54}{100}}{120 \times \frac{55}{100}} \times 100\right]\%$
   $= \left(\frac{27}{66} \times 100\right)\%$
   $= 40.90\% \approx 41\%$

9. (3) Required difference
   $= \left(50 \times \frac{52}{100} + 200 \times \frac{57}{100}\right) - \left(50 \times \frac{56}{100} + 150 \times \frac{48}{100}\right)$
   $= (26 + 114) - (28 + 72)$
   $= 140 - 100 = 40$


10. (4) Total marks obtained by Poonam
    $= 150 \times \frac{56}{100} + 120 \times \frac{40}{100} + 50 \times \frac{48}{100} + 50 \times \frac{46}{100} + 100 \times \frac{53}{100} + 200 \times \frac{52.5}{100}$
    $= 84 + 48 + 24 + 23 + 53 + 105$
    $= 337$
    $\therefore$ Required % $= \left(\frac{337}{670} \times 100\right)\%$
    $= 50.29\%$
    $\approx 50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
    $3 \times 2 + 5 = 11$
    $11 \times 3 - 6 = 27$
    $27 \times 4 + 7 = 115$
    $115 \times 5 - 8 = 567$
    $567 \times 6 + 9 = 3411$
12. (4) The number series is as follows:
    $326.34375 \div 1.5 \div 1.5 = 219.0625$
    $219.0625 \div 2.5 \div 2.5 = 90.125$
    $90.125 \div 3.5 \div 3.5 = 29.25$
    $29.25 \div 4.5 \div 4.5 = 11$
    $11 \div 5.5 \div 5.5 = 7.5$
13. (4) The number series is as follows:
    $5 \times 4 + 3 = 23$
    $7 \times 3 + 3 = 24$
    $9 \times 2 + 3 = 21$
    $11 \times 1 + 3 = 14$
14. (5) The number series is as follows :
    $19 + 2 \times 2^3 = 35$
    $35 + 2 \times 3^3 = 89$
    $89 + 2 \times 4^3 = 217$
    $217 + 2 \times 5^3 = 467$
    $467 + 2 \times 6^3 = 899$
15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe $= x$
    $\therefore$ No. of empty pipe $= 8 - x$
    ATQ, $\frac{8 - x}{6} - \frac{x}{8} = \frac{1}{6}$
    $\Rightarrow \frac{4(8 - x) - 3x}{24} = \frac{1}{6}$
    $\Rightarrow 32 - 4x - 3x = 4$
    $\Rightarrow 7x = 28$
    $\Rightarrow x = 4$
17. (4) Let the speed of smaller wheel $= x$ cm/s
    In 10 sec, it will cover $10x$ cm.
    $\therefore$ Distance covered by the smaller wheel in one revolution
    $= 2 \times \frac{22}{7} \times 3.5 = 22$ cm
    $\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
    $= \frac{10x}{22} = \frac{5x}{11}$ .... (i)
    Distance covered by bigger wheel in 10 sec $= (1980 - 10x)$ cm
    $\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $= \frac{1980 - 10x}{44}$ .... (ii)
    ATQ,
    $\frac{5x}{11} = \frac{1980 - 10x}{44}$
    $\Rightarrow 20x + 10x = 1980$
    $\Rightarrow 30x = 1980$
    $\Rightarrow x = \frac{1980}{30} = 66$ cm/sec.
18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 27

హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20

అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5

అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి

వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2

అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.

వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)

ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి

యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11

యుజిసి నెట్ 2017 : నవంబరు 5

యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in

ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి

ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19

ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో

వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్ మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**

విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24

వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు

అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న

పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు

దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6

వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్ మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్)

అర్హత: డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ded.nls.ac.in

గవర్నర్ రాక కోసం సభ ఏర్పాట్ల పరిశీలన

కోనరావుపేట : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు త్వరలోనే నాగారంలో పర్యటించబోతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో నిర్వహించే సభ ప్రాంగణాన్ని కరీంనగర్ ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి విజయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు గోపాడి సురేందర్‌రావు శనివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 2వ తేదీన మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు జిల్లాకు రానున్నారని దాని కోసం స్థల పరిశీలన చేస్తున్నామని తెలిపారు. వచ్చే నెల 2వ తేదీన శ్రీవేంకటేశ్వరస్వామి గుట్టపైన పలు అభివృద్ధి పనులకు, ఉచిత వృత్తివిద్య శిక్షణా తరగతుల ప్రారంభోత్సవాలు గవర్నర్ విద్యాసాగర్ రావు చేతుల మీదుగా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ తీగల రవీందర్‌గౌడ్, సర్పంచ్ గోపాడి జ్యోతి తదితరులు ఉన్నారు.


సభ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న నాయకులు

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

- సీతారామచంద్రస్వామి వారికి అభిషేకం
- భీమేశ్వరాలయంలో నవగ్రహ అభిషేక పూజ
- బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల జాతర


స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


పోచమ్మ ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు


నవగ్రహాలకు అభిషేకం చేస్తున్న భక్తులు

వేములవాడ : దక్షిణ కాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం శనివారం భక్తులతో రద్దీగా మారింది. శ్రావణమాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం తమ ఇష్టదైవమైన శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకొని తరించారు. శనిత్రయోదశి సందర్భంగా భక్తులు శ్రీస్వామివారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అభిషేకపూజ, అన్నపూజ, కల్యాణం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఒకవైపు వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు వర్షంలో తడుస్తూనే శ్రీస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈవో దూస రాజేశ్వర్ నేతృత్వంలో అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

సీతారామచంద్రస్వామి వారికి అభిషేకం

పునర్వసు నక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీరాజరాజేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామివారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకం గావించారు. సాయంత్రం సదస్యం నిర్వహించారు.

భీమేశ్వరాలయంలో నవగ్రహ అభిషేక పూజ

శనిత్రయోదశి సందర్భంగా శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ శ్రీభీమేశ్వరాలయంలో నవగ్రహాలకు అభిషేకపూజ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో నవగ్రహ అభిషేక పూజలో పాల్గొన్నారు.

బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల జాతర

శనివారం బద్దిపోచమ్మ ఆలయం భక్తులతో జాతరను తలపించింది. అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. వర్షం జోరుగా కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా భక్తులు వర్షంలో క్యూలైన్లలో నిరీక్షించి అమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు చెల్లించుకున్నారు.

రాజన్న సేవలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి

రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి సేవలో తరించారు. శనివారం ఉదయం ఆయన శ్రీస్వామివారి అభిషేక పూజలో పాల్గొన్నారు. ఈవో దూస రాజేశ్వర్ ప్రసాదం, చిత్రపటం అందజేశారు.


జస్టిస్ చంద్రయ్యకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఈవో రాజేశ్వర్

రాజన్న సేవలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు

- తనయుడితో కలిసి కోడెమొక్కు చెల్లింపు

వేములవాడ : స్థానిక శాసనసభ్యుడు చెన్నమనేని రమేశ్‌బాబు వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. జర్మనీ నుంచి వచ్చిన తనయుడు అరుణ్‌తో కలిసి శనివారం ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్న ఆయన అనంతరం శ్రీస్వామివారి కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఆలయ ఈవో దూస రాజేశ్వర్ శ్రీస్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం, టీఆర్ఎస్ నాయకులు వారి వెంట ఉన్నారు.


కోడెమొక్కు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సిరిసిల్లకు బీఎస్సీ నర్సింగ్ కళాశాల మంజూరు

- రూ.36.45 కోట్లు మంజూరు
- ప్రతి సంవత్సరం వంద మంది విద్యార్థులు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్వర్ తివారీ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఎస్సీ నర్సింగ్ కళాశాల మంజూరు చేస్తూ శనివారం ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర తివారీ ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి సంవత్సరం వంద సీట్లను కళాశాలలో భర్తీ చేయనున్నారు. కళాశాల భవన నిర్మాణం ఇతర మౌలిక వసతుల కోసం రూ.36కోట్ల 45 లక్షల 71447 నిధులను కేటాయించారు. వరంగల్ కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ హెల్త్ సైన్స్ పరిధిలో ఉంటుందని పేర్కొన్నారు.

మాతా శిశు సంరక్షణ కేంద్రానికి స్థల పరిశీలన

జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా జిల్లాకు ఒక మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కేటాయించాలని కోరామని.. ఇందులో భాగంగానే సిరిసిల్ల జిల్లాకు కూడా కేంద్రం మంజూరు చేసిందని ఎంపీ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ స్థలాన్ని పరిశీలించారని వారం రోజుల్లోనే మాతా శిశు సంరక్షణ పనులకు మంత్రి కేటీఆర్ చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఇందుకు రూ.13 కోట్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులను భరిస్తాయని పేర్కొన్నారు.

జిల్లావ్యాప్తంగా 8.2 సెంటీమీటర్ల వర్షం


దుకాణాలలోకి చేరిన వర్షపు నీరు


వర్షంలో వెలుతున్న భక్తులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల:జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు, రైతుల్లో అనందం వ్యక్తం అవుతుంది. రైతులు మళ్లీ వ్యవసాయ పనులతో బిజీగా మారిపోయారు. శనివారం జిల్లా వ్యాప్తంగా 8.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మండలాల వారీగా చూస్తే రుద్రంగి 6.4, చందుర్తి 10.15, వేములవాడ రూరల్ 12.3, బోయిన్‌పల్లి 13.4, సిరిసిల్ల 8.35, కోనరావుపేట 9.2, వీర్నపల్లి 7.2, ఎల్లారెడ్డిపేట 6.35, గంభీరావుపేట 4.6, ముస్తాబాద్ 4.87, తంగళ్లపల్లి 4.0, ఇల్లంతకుంట 4.55 వర్షం కురిసింది. జిల్లాలో ఇప్పటి వరకు 524.7 సెంటీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 375.1 వర్షం కురిసింది.

వేములవాడలో వర్షం

వేములవాడ : ప్రముఖ యాత్రా స్థలమైన వేములవాడ పట్టణంలో శనివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. మెల్లగా ప్రారంభమైన చినుకులు క్రమేపీ వేగం పుంజుకున్నాయి. మధ్యాహ్నం తరువాత వర్షం ఎక్కువై సాయంత్రం వరకు కొనసాగింది. ఫలితంగా పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. అంబేద్కర్ కూడలి ప్రాంతంలోనూ, ఆలయం ముందుభాగంలోనూ వర్షపు నీరు నిలిచిపోయింది. కొన్ని చోట్ల దుకాణాలలోకి నీరు వచ్చి చేరింది. రాజన్న దర్శనం కోసం దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వర్షం వల్ల తడిసిముద్దయ్యారు. పలువురు భక్తులు వర్షంలోనే బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం తీసుకువెళ్లి సమర్పించారు. వేములవాడలో శనివారం 18 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.



కోలాటంపై క్రేజ్...

● బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ ● పలు ప్రముఖ ఆలయాల్లో ప్రదర్శనలు ● గ్రూపులుగా ఏర్పడిన మహిళా బృందాలు
● రేగడిమద్దికుంటలో అత్యధిక గ్రూపులు ● ఖర్చుకు వెరవకుండా నేర్చుకుంటున్న మహిళలు

సుల్తానాబాద్: ఇటీవల కాలంలో కోలాటంపై మహిళల్లో ఆసక్తి పెరిగింది. బృందాలుగా ఏర్పడి కోలాటంలో శిక్షణ పొందుతూ ప్రదర్శనలిస్తున్నారు. భక్తిభావంతో కూడుకున్న ప్రదర్శనలకు కొందరు ప్రాధానత్య ఇస్తుండగా... మరి కొందరు వేడుక ఏదైనా తమ ప్రదర్శన ఇస్తున్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన 27 మంది మహిళలు శ్రీ వేణుగోపాలస్వామి కోలాట బృం దంగా ఏర్పాటయ్యారు. మూడేళ్ల క్రితం శిక్షణ పొంది ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించారు. ప్రముఖ దేవాలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాల్లో, ముఖ్యమైన రోజుల్లో వీరు ప్రదర్శనలు ఇస్తున్నారు. 2015లో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో వీరు తొలి ప్రదర్శన ఇచ్చారు. అలా అంచ లంచెలుగా తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో పాల్గొనే వరకూ ఎదిగారు. తిరుమలలో జరిగే ఉత్సవాల్లోనైనా వీరి బృందం ప్రదర్శన ఇవ్వడానికి ఆసక్తి చూపుతారు. సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల మానేటి రంగనాయకుల స్వామి బ్రహ్మోత్సవాలు వైభ వంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భం గా స్వామి వారి వాహన సేవలో కోలాట ప్రదర్శన ఆకట్టుకుంటుంది. ఇలా వీరి ప్రదర్శనలు కరీంనగర్ వరహస్వామి ఆలయం, చిన్నకలువల శ్రీసీతారామ, ముప్పిరితోట వెంకటేశ్వర ఆలయంతోపాటు రాష్ట్రంలోని పలు ఆలయాల్లో ప్రదర్శనలు ఇస్తున్నారు. బ్రహ్మోత్సవాలు, దసరా, వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవం, దేవీ నవరాత్రి ఉత్సవాలు, శ్రీసీతారాముల కల్యాణోత్సవంతోపాటు ఆలయాల్లో జరిగే ఉత్సవాల్లో సుల్తానాబాద్ వేణుగోపాలస్వామి కోలాట బృందం ప్రదర్శనలు ఆధ్యాత్మిక శోభను సంతరిస్తాయి.



బ్రహ్మోత్సవాలలో మహిళల కోలాట ప్రదర్శన



రేగడిమద్దికుంటకు చెందిన కోలాట బృందం

● నెల రోజుల శిక్షణ...

కోలాటం నేర్చుకునేందుకు మహిళలు వీణవంక మండల కేంద్రానికి చెందిన సమ్మయ్య అనే శిక్షకున్ని ఎంచుకున్నారు. నెల రోజులపాటు శిక్షణ ఉంటుంది. పదిహేను, ఇరవై రోజుల్లోనే వీరు శిక్షణ పూర్తి చేస్తూ ప్రదర్శన ఇస్తు న్నారు. కోలాటం శిక్షణ ఇచ్చినందుకు ఒక్కొక్క మహిళ రూ.400 ఇస్తున్నారు. ఒక బృందంలో 24 మంది శిక్షణ పొందుతారు. వీరు శిక్షణ అనంతరం ప్రదర్శనల కోసం చీరెలు, గాజులు, కాళ్లకు గజ్జెలు, ఒంటికి ఆభరణాలు, కోలలు, ఇతరత్ర మూడు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. తొలి ప్రదర్శనలో బోనాలను, బతుకమ్మలను ఎత్తుకునేందుకు మరో నలుగురు మహిళలను ఎంచుకుంటున్నారు. వీరికి డ్రెస్‌లు, ఇతర పరికరాలను ఈ కోలాటం బృందం వారే సమకూర్చుతున్నారు.

గ్రామగ్రామాన కోలాటాలు

ఏడాది నుంచి కోలాటాల సంస్కృతి గ్రామల్లో విస్తరించింది. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు కోలాటం నిర్వహిస్తున్నారు. కోలాటంపై క్రేజ్ పెరగడంతో బాలికలు మొదలుకొని గృహిణిల వరకూ ఆసక్తి కనబరుస్తున్నారు. మండలంలోని రేగడిమద్దికుంటలో బృందాలుగా ఏర్పడి నెల రోజులపాటు శిక్షణ పొందారు. అందరూ ఒకే రకమైన చీరలు ధరించి తమ తొలి ప్రదర్శనలను గ్రామదేవతకు ఇస్తున్నారు. ఇప్పటికీ 20 బృందాలు ఇలాగే చేశారు. ఇంకా శిక్షణ పొందే వారు ముందుకు వస్తూనే ఉన్నారు. మద్దికుంట, మల్లయ్యపల్లిలో చిక్కుడు రాజన్న ఆధ్వర్యంలో కోలాట బృందానికి అంకుర్పారణ జరిగింది. అనంతరం మూడు నెలల సమయంలో మరో 19 బృందాలు ఏర్పడటం, ప్రదర్శనలు ఇవ్వడం గమనార్హం. గ్రామాల్లో జరిగే కొలుపులు, పెద్దమ్మ జాతరలు, ఎల్లమ్మ పట్నాలు, పోచమ్మబోనాలు వంటి వేడుకల్లో తమ ప్రదర్శనలతో కనువిందు చేస్తున్నారు.

● ఆలయాల్లో కోలాటం ప్రదర్శనలు

వేణుగోపాల స్వామి కోలాటం బృందానికి చెందిన మహిళలు కేవలం ఆలయాల్లో జరిగే వేడుకల్లో మాత్రమే తమ కళను ప్రదర్శిస్తారు. రెండేళ్ల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంతో పాటు, యాదగిరి గుట్ట లక్ష్మినృసింహస్వామి, పెద్దపల్లి, గోదావరిఖని, చిన్నకలువల, నీరుకుల్ల, ముప్పిరితోట, దేవునిపల్లి, వేముల వాడ, సిరిసిల్ల ఆలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని కోలాటం ప్రదర్శించారు.




ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం
పల్లా అన్నపూర్ణ, వేణుగోపాలస్వామి కోలాట బృందం



రెండేళ్ల క్రితం వైశ్యభవన్‌లో గోదావరిఖనికి చెందిన వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డి శిక్షణలో కోలాటం నేర్చుకున్నాం. అప్పట్నుంచి అనేక దేవాలయాల్లో జరిగిన బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. స్వామి ముంగిట ప్రదర్శన ఇవ్వడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని, మనఃశాంతి పొందుతున్నాం.

తొలి ప్రదర్శన తిరుమలలో: రామిడి లత



శిక్షణ ఇచ్చిన గురువులు వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డిలు మాకు తిరుమలలో పాల్గొనే అవకాశం కల్పించారు. గతేడాది బ్రహ్మోత్సవాలలో భాగంగా రథసప్తమి రోజున వెంకటేశ్వరస్వామి ఎదుట తొలి ప్రదర్శన ఇచ్చాం. ఆ అనుభూతి ఇప్పటికీ మా హృదయాల్లో నిలిచిపోయింది. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు, దేవీ నవరాత్రులు, బతుకమ్మ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం, గోదాకల్యాణం, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉత్సవాల్లో కోలాటం ప్రదర్శిస్తాం.

దేవుడి సేవకే అంకితం..:నరహరి సరోజన



సేవా దృక్పథం, భక్తిభావంతో కోలాటం కళను నేర్చుకున్నాం. తమ కళ, ప్రదర్శనలు వేణుగోపాలస్వామికే అంకితం. ఈ ఆలయంలో స్వామి ఉత్సవాలు కన్నుల పండువగా ఉండేందుకు ప్రదర్శనలిస్తూ స్వామి వారిని కీర్తిస్తూ, స్మరిస్తూ భగవంతుడి సేవలో గడుపుతున్నాం. ఆలయాల్లో ప్రదర్శన ఇస్తే మానసికోల్లాసం, ప్రశాంతత చేకూరుతోంది.

బతుకమ్మకు ప్రత్యామ్నాయంగా ఉంటుందని
మెంగని నీలవేణి




బతుకమ్మ సందర్భంగా కోలాటం ప్రదర్శన ఉంటే బాగుంటుందని నేర్చుకున్నాం. నెలరోజులు శిక్షణ పొందాం. ఒక్కొక్క బృందం 30 నుంచి 50 వేలు ఖర్చు చేసి చీరలు, ఆభరణాలు సమకూర్చుకున్నాం. గ్రామాల్లో పండుగలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో కళను ప్రదర్శిస్తున్నాం. బోనాలు, పోచమ్మ, పెద్దమ్మ దేవతల కొలుపులు, జాతరల సమయంలో కోలాట బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

అత్యధికంగా కోలాట బృందాలు
ముదురు కోళ్ల లలిత, రేగడిమద్దికుంట



రేగడిమద్దికుంటలో అత్యధిక కోలాటం బృందాలున్నాయి. ఒక్కొక్క గ్రూపునకు 25 మంది చొప్పున 20 బృందాలు శిక్షణ పూర్తి చేసుకున్నాయి. ఆరు నెలల నుంచి మహిళలు ఆసక్తిచూపారు. మల్లయ్యపల్లె చిక్కుడు రాజన్న బోడపట్ల రజని తొలిసారిగా కోలాటంపై ఆసక్తి చూపి వీణవంకకు చెందిన సమ్మ య్య ద్వారా శిక్షణ పొందారు. తొలి ప్రదర్శన గ్రామదేవతకు ఇస్తూ ఆరోజు గ్రామంలో బోనాల పండుగ చేసుకుంటాం.

కోలాటం శిక్షణనే జీవనోపాధిగా
దాసారపు సమ్మయ్య, శిక్షకులు వీణవంక




కళనే నమ్ముకున్నా. తెలంగాణ ఉద్యమంలో ధూందాంలో కీలకపాత్ర పోషించా. కుటుంబ పోషణకు కోలా టం నేర్పించడం జీవనోపాధిగా ఎంచుకున్నాను. ఒక్కో బృందంలో 25 నుంచి 50 మంది ఉంటారు. ఒక్క బృందానికి నెల రోజులు శిక్షణ ఇస్తా. ఇప్పటి వరకు కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, వరంగల్‌తో దాదాపు వంద బృందాలకు కోలాటం నేర్పించా.

కరువు కల్లోలం...

● ఎటు చూసినా బీడు భూములే
● 50ఏళ్ల క్రితం ఉత్తర తెలంగాణలో దుర్భర పరిస్థితులు
● ఉపాధి కోసం వలసలు ● శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో జీవితాల్లో వెలుగులు






శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉత్తర తెలంగాణ ప్రజలకు వరప్రదాయనిగా నిలిచింది. ఒకప్పుడు కరువు కాటకాలతో ఉన్న ఈ ప్రాంతం నేడు పచ్చదనం పరుచుని తెలంగాణ ధాన్యాగారంగా పేరుగాంచింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయగోదావరి జిల్లాల మాదిరిగా తెలంగాణలోని ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతాలైన కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి వరిసాగులో గుర్తింపు పొందాయి. ఎస్సారెస్పీ నిర్మాణంతో ఉపాధి, ఉద్యోగావకాశాలు, వ్యాపారాలు పెరిగాయి. పట్టణీకరణ పెరిగి జీవనప్రమాణాల్లో మార్పులు వచ్చాయి. ధాన్యరాశులు పండించిన శ్రీరాంసాగర్ నేడు నీరు లేక వెలవెలా పోతోంది. వర్షాభావ పరిస్థితులు ఒకవైపు, ఎగువన గోదావరిపై ప్రాజెక్టులు కట్టడంతో ఎస్సారెస్పీలోకి నీటి రాక తగ్గిపోయింది. ప్రాజెక్టు నిండక ఆయకట్టు రైతుల్లో ఆందోళన మొదలైంది. తాగు, సాగు నీటికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'పునర్జీవం' పేరుతో 1000 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఆగస్టు 10న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పోచంపాడ్‌లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణానికి ముందు, తర్వాత పరిస్థితులను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుందాం..



ఆంధ్రజ్యోతి, జగిత్యాల : యాభై ఏళ్ల క్రితం ఉత్తర తెలంగాణ కరువు, కల్లోలిత ప్రాంతంగా ఉండేది. పంటలు లేక భూములన్నీ బీడుగా ఉండేవి. సాగునీరు లేక జొన్న, మొక్కజొన్న పంటపైనే ఆధారపడి బతికేవారు. కరువు, కాటకాలతో ఇక్కడ ఉండలేక ముంబాయి, షోలాపూర్ లాంటి ప్రాంతాలకు వలస వెళ్లారు. ఉన్న ఊరిని వదిలిన ప్రజలు ఎన్నో కష్టాలతో బతుకు వెళ్లదీశారు. గంజి మెతుకులు, గట్కా తిని బతికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, నల్గొండ ప్రాంతాల్లో సాగునీరు లేక బంగారు పంటలు పండే భూములన్నీ బీడుగానే ఉండేవి. సాగునీరు లేకతినడానికి తిండి కూడా దొరికేది కాదు. ఏ పూటకు ఆ పూట అన్నట్లు కొందరు దంపుడు బియ్యం తింటుండేవారు. ఇంకొందరు గట్కానే రెండు పూటలా తింటుండేవారు. మరికొందరు అయితే ఏకంగా జొన్న అంబలి చేసుకుని బతుకుతుండేవారు.ఇలా ఈ ప్రాంతమంతా కరువు కాటకాలతో ఉండేది. ఎక్కడో కొందరు మోతుబరి రైతులు తప్పితే గుంటెడు భూమిలో పంటసాగు చేసుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతుండేవారు. జీవనోపాధి కోసం ఈ ప్రాంతంలోని చాలా మంది గత్యంతరం లేక వలసబాట పట్టారు. 1960కి ముందే ముంబాయి, సోలాపూర్ లాంటి ప్రాంతాలకు పెద్ద సంఖ్యలోనే వలసలు వెళ్లారు. పూర్వ కరీంనగర్ జిల్లాలో చాలా ప్రాంతాల్లో గొల్లపల్లి, పెగడపల్లి, ధర్మపురి, మల్యాల, జగిత్యాల ప్రాంతాల వారు ముంబాయికి వలస వెళ్లి అక్కడే కూలీనాలీ చేసుకుని బతికారు. జగిత్యాల ప్రాంతం నుంచి ఒకప్పుడు ముంబాయికి వలస వెళ్తే ఇప్పుడు దుబాయ్‌లాంటి ప్రాంతాలకు వెళ్తున్నారు. ఇక్కడి యువకులు ముంబాయి వెళ్లి అక్కడ ట్యాక్సీ క్లీనర్లుగా, ఇంట్లో పని మనుషులుగా చేస్తుండేవారు. కొందరు మహిళలు ముంబయిలో ఇంటి పని చేయడానికి కూడా వెళ్లారు. కొందరు సోలాపూర్ వెళ్లి అక్కడ సాంచెలు నడుపుతుండేవారు.




1970 తర్వాత మారిన పరిస్థితి

ఉత్తర తెలంగాణ రైతుల పరిస్థితి 1970 తర్వాత పూర్తిగా మారింది. కాకతీయ కాలువ నిర్మాణం ఇక్కడి ప్రాంతవాసుల జీవనశైలిలో మార్పు తెచ్చింది. శ్రీరాంసాగర్ నుంచి కాకతీయ కాలువ ద్వారా నీరు రావడంతో ఇక్కడి రైతులు రెండు పంటలు పండిస్తూ వచ్చారు. మొదట్లో జొన్న, మొక్కజొన్న పంటను పండించిన ఈ ప్రాంతవాసులు 1990 తర్వాత వరిధాన్యం వైపు మొగ్గు చూపారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జగిత్యాల ప్రాంతంలో వరి, మొక్కజొన్నతో పాటు పసుపు పంట కనిపిస్తుంది. జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పంటల సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలోని రైతులకు దీటుగా శ్రీరాంసాగర్ ఆయకట్టు రైతులు వరిపంట పండిస్తున్నారు.

ఒక్కపూట అన్నం దొరకలేదు..: లక్కం రాజయ్య, లక్ష్మీపూర్



యాభై ఏళ్ల క్రితం ఒక్కపూట తినడానికి అన్నం దొరకలేదు. గట్కా వండుకుని తినేవాళ్లం. పెద్ద కుటుంబమైతే ఒక పూట గంజి మెతుకులతోనే వెళ్ల దీసేటోళ్లు. కొడుకులు పెద్దగా అయింద్రంటే ఏదో పని చే సేటోళ్లు. భూములు దున్నుకుందామంటే నీళ్లు లేవు. ఇక్కడి నుంచి ఎక్కువగా బొంబాయికే వలసలు పోయింద్రు. అప్పటి ఇబ్బందులు ఇప్పుడు ఏమాత్రం లేవు. ఎన్నో సౌకర్యాలు వచ్చిన యి.





రైతుల్లో చిగురించిన ఆశలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన పడటంతో ఉత్తర తెలంగాణ రైతుల్లో ఆశలు చిగు రించాయి. కాలువల నిర్మాణం సాగుతున్నకొద్దీ ఆయకట్టు ప్రాంత రైతుల్లో పరిస్థితి మారింది. ఉపాధి కోసం వలస వెళ్లిన ఎందరో మళ్లీ ఇంటిదారి పట్టారు. నీరు లేక బీడులుగా మా రిన భూములు కాలువలతో బంగారు నేలలుగా మారాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి పునాది పడి 54 ఏళ్లు అవుతోం ది. అయితే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీతో పాటు మరికొన్ని ప్రాజెక్ట్‌లు నిర్మించడంతో ఇప్పుడు ఉత్తర తెలంగాణ వరప్రదాయిని తన ఉనికి కోల్పోతోంది. ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు రాకపోవడంతో ఆయకట్టు భూములన్నీ బీడుగానే మారుతున్నాయి. అయితే ఇటీవల తెలంగాణ ప్రభుత్వం శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం పేరిట రూ.1000 కోట్లతో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఆగస్టు 10న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పోచం పాడ్‌లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఇది పూర్తయితే ప్రాజెక్టు నీటితో కళకళలాడనుంది.



స్వచ్ఛంద సేవకుడు..హరిత ప్రేమికుడు..

సొంత ఖర్చులతో మొక్కల పెంపకం



ఎల్లారెడ్డిపేటలో మొక్కలు నాటుతున్న వెంకట్‌రెడ్డి దంపతులు

ఎల్లారెడ్డిపేట: స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ఆయన ముందుంటాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంనూ మమేకమవుతున్నాడు. సొంత ఖర్చుతో 3 వేల మొక్కలను కొనుగోలు చేసి వాటిని పలుచోట్ల నాటించాడు... ఎల్లారెడ్డిపేటకు చెందిన నేవూరి వెంకట్‌రెడ్డి అనే సామాజిక కార్యకర్త ఇప్పటికే పలు సమాజహిత కార్యక్రమాలలో భాగస్వామి అవుతూ పలువురి మన్ననలు అందుకున్నాడు. మొక్కల పెంపకంలోనూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. వెంకట్‌రెడ్డి సొంత ఖర్చులతో మొక్కల నాటడం, వాటిని సంరక్షించడం ఓ బాధ్యతగా తీసుకున్నాడు. గత ఏడాది హైదరాబాద్‌లోని తెల్లాపూర్ నర్సరీ నుంచి తొమ్మిది రకాల 3 వేల మొక్కలను కొనుగోలు చేసి సిరిసిల్ల, కామారెడ్డి ప్రధాన రహదారి, నెహ్రూ విగ్రహం నుంచి గ్రామపంచాయితీ వరకు అలాగే పాత బైపాస్ మార్గంలో రోడ్డునకు ఇరువైపులా నాటించాడు. వాటి సంరక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీళ్లు పోయిస్తూ పోషిస్తున్నాడు. సుమారు 8 లక్షల రూపాయలు వెచ్చించి మొక్కల సంరక్షణ కోసం ట్రీగార్డులను సైతం ఏర్పాటు చేశాడు. అదేవిధంగా మూడోవిడత తెలంగాణ హరితహారం కార్యక్రమంలోనూ కొరుట్లపేట వననర్సరీ నుంచి 5 వేల మొక్కలను తీసుకువచ్చి గ్రామపంచాయతీ సమష్టి సహకారంతో ఎల్లారెడ్డిపేట కిషన్‌దాస్ పేట, కిష్టంపల్లి ప్రాంతాల్లో మొక్కలు నాటించారు. నేవూరి వెంకట్‌రెడ్డి తన తల్లిదండ్రుల పేరిట ట్రస్టు నెలకొల్పి నిరుపేద యువతుల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు, బట్టలను పంపిణీ చేస్తున్నాడు. అదేవిధంగా ప్రతిఏటా వేసవిలో ట్యాంకరు ద్వా రా గ్రామ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాడు. ఇటీవలే స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట 'గరీబ్ కీ దివార్' అనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేదవారికి కావలసిన దుస్తులు అందేలా చేస్తున్నాడు. ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకున్న పలువురు వారి ఇళ్లల్లో ఉండే పాత బట్టలను తీసుకవచ్చి పేదవారికి ఇస్తూ తమవంతు సహకారం అందిస్తున్నాడు. వెంకట్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఉత్తమ సామాజిక సేవకుడి అవార్డును అందజేసింది. హైదరాబాద్‌లో గత ఏడాది వచ్చిన వరదలకు బాధితులకు పులిహోర ప్యాకెట్లు, దుస్తులు అందించాడు..




మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత
నేవూరి వెంకట్‌రెడ్డి, సామాజిక కార్యకర్త



మొక్కల సంరక్షణను ప్రతివ్యక్తి సామాజిక బాధ్యతగా తీసుకోవాలి.. రూ.8లక్షలతో ట్రీగార్డులను కొనుగోలు చేసి ఏర్పాటు చేశా. ఇందులో డాక్టర్ సత్యనారాయణస్వామి రూ. 50 వేలు విరాళంగా అందివ్వగా అదేవిధంగా ఐకేపీలో పనిచేస్తున్న సీఏ మంగ్యానాయక్, రూ.10వేలు అందించారు. మిగతా తన సొంత డబ్బులతోనే ట్రీగార్డులను పెట్టించాను. రెండేళ్ల క్రితం నాటిన మొక్క లు పెరిగి పెద్దవిగా అవుతుండడం ఎంతో సంతోషంగా ఉంది.

సమాజసేవలో ముందు..: గాండ్ల సత్యనారాయణ



నేవూరి వెంకట్‌రెడ్డి సమాజసేవలో ముందుంటూ అందరి అభిమానాన్ని చురగొంటున్నాడు. ఆయన కృషితోనే రోడ్డుకిరువైపులా మొక్కలతో పచ్చదనం పరుచుకుంది.. వీటి వల్ల ఎంతో మేలు జరుగుతుంది. మొక్కలను నాటడమే కాకుండా పేదలకు బియ్యం పంపిణీ,పెళ్లిళ్లకు పుస్తెమట్టెలను పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలస్తున్నాడు.